


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 6 డిసెంబర్ 2025 | 11 పేజీలు







# ఎలాగైనా గెలిచి తీరాల్సిందే...!

- పలు గ్రామాల్లో కుల సంఘాలకు దావత్‌లు
- యూత్‌ను ఆకట్టుకునేందుకు కొనసాగుతున్న ప్రయత్నాలు
- బరిలో ఉన్న ప్రత్యర్థులకు బుజ్జగింపులు
- ఏకగ్రీవాల కోసం ముమ్మర ప్రయత్నాలు
- సర్పంచ్ పదవి దక్కించుకోవడం కోసం తలమునకలైన ఆశావహులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల తేదీ సమీపిస్తున్న కొద్ది వారితో పాటు రెండు, మూడవ విడత ఎన్నికలు జరిగే అభ్యర్థుల్లో టెన్షన్ పెరిగిపోతుంది. ఎలాగైనా గెలిచి తీరాలనే పట్టుదలతో ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం కోసం వారి ఇండ్ల వద్దకే కాకుండా గ్రామాల్లో వివిధ కుల వృత్తులు చేసుకునే వారి వద్దకు సర్పంచ్ అభ్యర్థులు నేరుగా వెళ్లి ఓట్ల కోసం ప్రాధేయపడుతున్నారు. కుల సంఘాలకు గుట్టు చప్పుడు కాకుండా దావత్ లు ఇస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. మరో వైపు బరిలో ఉన్న అభ్యర్థులను సైతం ప్రచారం చేయకుండా తమకు మద్దతు తెలపాలని, అందుకోసం ఎం కావాలో అడగండని మధ్యవర్తుల ద్వారా బుజ్జగింపు ప్రయత్నాలు చేస్తున్నారు. 2లో

### డిసిసి అధ్యక్షుడిగా మేడిపల్లి సత్యం
# బాధ్యతలు స్వీకరణ



- ప్రజా పాలనలో అభివృద్ధి- సంక్షేమం కాంగ్రెస్ లక్ష్యం
- మంత్రి పొన్నం ప్రభాకర్
- అవకాశాలు కల్పించే పార్టీ కాంగ్రెస్ - ఆది శ్రీనివాస్
- పార్టీ పటిష్టతకు కృషి చేస్తానన్న మేడిపల్లి సత్యం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి** 2లో



### గ్రామ పంచాయతీ ఎన్నికలకు
# పటిష్ట భద్రతకు ప్రత్యేక ప్రణాళిక




- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం
- పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష 2లో

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

### దత్తాత్రేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన
# మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- శాశ్వతంగా బోటు ఏర్పాటు చేసేలా ఇరిగేషన్ వద్ద ఫైల్ పెండింగ్‌లో ఉంది



**సూర్య బోయినపల్లి -**
మండలం వరదవల్లి లో దత్తాత్రేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,ఇతర ముఖ్య నేతలు మిడ్ మానేరు లో స్పీడ్ బోట్‌లో ప్రయాణం చేసి దత్తాత్రేయ స్వామి వారి ఆలయానికి చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ (మిగతా 2లో)

# ఎలాగైనా గెలిచి తీరాల్సిందే.....!

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో మొదటి విడత మేడిపల్లి, భీమారం, కథలాపూర్, కోరుట్ల, మెట్పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లో ఎన్నికలు ఈ నెల 11 న నిర్వహించడం కోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 122 గ్రామ పంచాయతీల్లో 1172 వార్డు స్థానాలకు ఈ నెల 11 న మొదటి విడత ఎన్నికలు నిర్వహించనుండగా ఇందులో ఇబ్రహీంపట్నం మండలంలోని మూల రాంపూర్, యామాపూర్, కథలాపూర్ మండలం రాజారం తండా, మెట్పల్లి మండలం చింతల్ పేట్ సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 349 వార్డులు ఏకగ్రీవం అయినట్టు అధికారులు వెల్లడించారు. మిగతా సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అయితే మొదటి విడత ఎన్నికలు జరిగే మండలాల్లోని పలు గ్రామాల్లో ఏకగ్రీవాల కోసం గ్రామ అభివృద్ధి కమిటీలు చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. కొన్ని గ్రామాల్లో ఉప సర్పంచ్ పదవి




కోసం తీవ్ర పోటీ నెలకొంది. మల్లాపూర్ మండలంలోని ఓ గ్రామంలో ఉప సర్పంచ్ పదవికి రూ 5,50,000 పలికినట్టు విశ్వసనీయ సమాచారం. ఇక రెండవ విడత జగిత్యాల అర్బన్, జగిత్యాల రూరల్, సారంగాపూర్, బీర్పూర్, రాయికల్, మల్యాల, కొడిమ్యాల మండలాలలోని 144 గ్రామ పంచాయతీలు, 1276 వార్డులకు ఎన్నికలు ఈ నెల 14 న జరగనున్నాయి. ఇందులో జగిత్యాల రూరల్, సారంగాపూర్, బీర్పూర్ మండలాల లోని 5 సర్పంచ్ స్థానాలు, పలు గ్రామాల వార్డులు ఏకగ్రీవం అయినప్పటికీ విత్ డ్రాలకు ఈ నెల 6 సాయంత్రం వరకు గడువు ఉండటంతో అధికారికంగా ప్రకటించలేదు. మూడవ విడత ధర్మపురి, వెల్గటూరు, ఎండపల్లి, గొల్లపల్లి, పెగడపల్లి, బుగ్గారం మండలాల్లోని 119 గ్రామ పంచాయతీలు, 1088 వార్డు స్థానాలకు ఈ నెల 17 న ఎన్నికలు జరగనుండగా ఈ నెల 6 వరకు నామినేషన్ ల స్వీకరణ కొనసాగుతుంది. రెండు, మూడు విడతల్లో ఎన్నికలు జరగనున్న మండలాల్లో విత్ డ్రా లకు అవకాశం ఉండటంతో ఏకగ్రీవాల కోసం తీవ్ర ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఎలాగైనా గెలిచి తీరాలనే పట్టుదలతో సర్పంచ్ అభ్యర్థులు తీవ్రంగా ప్రయత్నిస్తున్న తరుణంలో ఓటర్లు ఎవరికి తమ మద్దతు ప్రకటిస్తారో వేచి చూడాల్సి ఉంది.

# డిసిసి అధ్యక్షుడిగా మేడిపల్లి సత్యం బాధ్యతలు స్వీకరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) నూతన అధ్యక్షుడిగా బుధవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, సత్యం పట్టుదల, ఉద్యమ అనుభవం, కార్యకర్తల నడకతో డిసిసి అధ్యక్షుడిగా పెద్ద బాధ్యతను అందుకున్నారని, ప్రభుత్వం - పార్టీ మధ్య వారధిగా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తీసుకెళ్లే బాధ్యత కూడా డిసిసి అధ్యక్షుడిదేనన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, కార్యకర్తలకు అవకాశాలు ఇచ్చే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, పొన్నం ప్రభాకర్ లాంటి నాయకుడు జిల్లాకు దొరకడం కాంగ్రెస్ కార్యకర్తల అదృష్టమన్నారు. డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యకర్తలకు అండగా ఉంటూ,




జిల్లా కాంగ్రెస్‌ను పటిష్టపరచడానికి అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం%-%అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యమన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతకు ప్రత్యేక ప్రణాళిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గ్రామ పంచాయతీ ఎన్నికలను నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పటిష్ట చర్యలు చేపట్టింది. శుక్రవారం కమిషనరేట్ కార్యాల యంలోని కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం, కరీంనగర్ రూరల్, హుజురాబాద్ డివిజన్ లోని ఉన్నతాధికారులు, క్లస్టర్ ఇంచార్జిలు, రూట్ ఇంచార్జులు, గ్రామ పోలీసు అధికారులందరితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఎన్నికల బందోబస్తు ప్రణాళిక అమలుపై స్టేషన్ హౌస్ అధికారులకు (%హూఓం%) దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సందర్భంగా అధికారులు చేయవలసిన, చేయకూడని పనుల గురించి చిన్న హ్యాండ్బుక్లెట్లు తయారు చేసి అందరికీ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ బుక్లెట్లో





ఎన్నికల నియ మావళి, భద్రతా ప్రణాళికకు సంబంధించిన వివరాలు క్షుణ్ణంగా పొందుపరి చినట్లు సీపీ వెల్లడించారు. రూట్లు, క్లస్టర్ల విభజన, సిబ్బంది మోహరింపు కమీషనరేట్ పరిధిలోని కరీంనగర్ రూరల్, హుజురాబాద్ డివిజన్లలోని 15 పోలీసు స్టేషన్ల పరిధిని పోలింగ్ కేంద్రాలకు అనుగుణంగా రూట్ల సంఖ్య: 104, క్లస్టర్ల సంఖ్య: 57,క్లస్టర్ ఇంచార్జిలు: 83 మంది అధికారులుగా విభజిం చారు. క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలు కవర్ అయ్యేలా మొత్తం 309 మందిని నియమించారు. ఎన్నికల ప్రారం భం అయ్యేవరకు క్షేత్రస్థా యిలో మొత్తం 508 మంది పోలీసు అధికారులు నిరంతరంగా విధు లు నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. పర్యవేక్షణ 2 ఏసీపీ స్థాయి అధికారులు, పూర్తిస్థాయి పర్యవేక్షణ: 4 ఇన్స్పెక్టర్లు క్షేత్రస్థాయి పర్యవేక్షణ: 25 మంది ఇన్స్పెక్టర్లు, స్టేషన్ల ఎస్సైలకు అప్పగించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ఉండేందుకు, కమిషనరేట్ పరిధిలోని రౌడీ షీటర్ల బైండోవర్లను పూర్తిగా పూర్తి చేశామని సీపీ తెలిపారు. వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని సీపీ గౌష్ ఆలం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ , భీంరావు , ఏసీపీ లు శ్రీనివాస్ జి , వేణుగోపాల్ , వాసాల సతీష్ లతో పాటు ఇన్స్పెక్టర్లు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## దత్తాత్రేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

(మొదటి పేజి తరువాయి)

దత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా రాష్ట్రం మంచి వర్షాలతో ప్రజలంతా అందరూ ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకుంటున్నా మిడ్ మానేరు ప్రాజెక్ట్ రావడం వల్ల దత్తాత్రేయ స్వామి ఆలయం చుట్టూ నీరు వచ్చాయి. దత్తాత్రేయ జయంతి రోజు దర్శనం కోసం వచ్చే భక్తులకు బోట్లు ఏర్పాటు చేయడం జరిగింది.. కేవలం జయంతి రోజు మాత్రమే కాకుండా శాశ్వతంగా బోటు ఏర్పాటు చేసేలా ఇరిగేషన్ వద్ద ఫైల్ పెండింగ్ లో ఉంది. దత్తాత్రేయ స్వామి ఆశీర్వచనం అందరి పైన ఉండాలని స్వామివారిని వేడుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సంవత్సరాల ప్రజా పాలన ప్రభుత్వం లో అనేక సంక్షేమ పథకాలు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం. భవిషత్ లో అనేక కార్యక్రమాలు చేపట్టడానికి ఆశీర్వచనం కావాలి. ప్రజాహితం కోరే వారందరికీ ముందుకు తీసుకురావాలని ముఖ్యమంత్రి అనేక సందర్భాల్లో చెప్తున్నారు. రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి గ్రామాల్లో కూడా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది



## కొనసాగుతున్న పంచాయితీ నామినేషన్లు

**సూర్య, హుజూరాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలంలోని 20 గ్రామాల సర్పంచి వార్డు సభ్యుల పదవి కోసం నామినేషన్ల దాఖలు చివరి రోజు శుక్రవారం కావడంతో రాత్రి వరకు కూడా



నామినేషన్లు కొనసాగిస్తున్నారు. ఐదు గంటల వరకే నామినేషన్ల స్వీకరణ ఉండగా అప్పటివరకు నామినేషన్ల స్వీకరణ కేంద్రం వద్ద ఉన్న అభ్యర్థుల నామినేషన్లను అధికారులు రాత్రి అయినప్పటికీ తీసుకొని ఆన్లైన్ చేస్తున్నారు. నామినేషన్లను ఆన్లైన్ చేసే సమయంలో సర్వర్ కొంత డౌన్ ఉండడం వల్ల నామినేషన్ల నమోదు ఆలస్యం అవుతుంది. హుజురాబాద్ మండలంలో రాత్రి 9 గంటల వరకు ఆరు క్లస్టర్లలో మూడు క్లస్టర్లు నామినేషన్ల ప్రక్రియ పూర్తికాగా మరో మూడు క్లస్టర్ల నామినేషన్లు ఆన్లైన్ జరుగుతున్నాయి. ఏది ఏమైనా నామినేషన్లు భారీగా వేయడంతో అధికారులు వాటిని తీసుకొని ఆన్లైన్ చేస్తున్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు నామినేషన్ సెంటర్లలో లైటింగ్ అధికారులు ఏర్పాటు చేశారు.

## సాయి ఈశ్వర చారి అమర్ రహే..

**సూర్య రామడుగు**

సాయి ఈశ్వర చారి 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిన్న పెట్రోల్ పోసుకొని కాలిన గాయాలతో బీసీ రిజర్వేషన్ అమలు కోసం ఆత్మహుతికి పాల్పడిన్నట్టు చెబుతూ చికిత్స పొందుతూ ఈరోజు అమరుడైన సాయిశ్వర చారి కుటుంబాన్ని అన్ని బీసీ సంఘాలు బీసీ రాజకీయ పార్టీలు నాయకులు సాయి ఈశ్వర చారి కుటుంబానికి అండగా ఉండి బీసీలందరూ ఐక్య



ఉద్యమం చేయాలని తద్వారానే బీసీ రిజర్వేషన్ సాధ్యమవుతుందని ఎం.శ్రీనివాస్ కుమార్ తెలిపారు. సాయి ఈశ్వర చారి లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బీసీలంతా ఐక్యంగా పోరాడాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని బీసీలలో ఆత్మ ధైర్యాన్ని నింపి బీసీ రిజర్వేషన్ సాధనగా కలసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు సాయి ఈశ్వర చారి త్యాగం మరువలేనిదని ఆయన కుటుంబానికి అందరూ సహకారం అందించి తోడుగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో అత్యధిక శాతం కలిగిన బీసీలకు జనాభా తమాషా ప్రకారం వారి హక్కులను సాధించుకోవాలని అందుకు శాంతియుత మార్గాలు ద్వారానే పోరాడాలని సామాజిక ఉద్యమకారుడు ఎం.శ్రీనివాస్ కుమార్ పిలుపునిచ్చారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శనివారం 6 డిసెంబర్ 2025



# గ్రామాల్లో సైతం అభివృద్ధికి చర్యలు

## - మంత్రి పొన్నం ప్రభాకర్- దత్తాత్రేయ స్వామికి పొన్నం ప్రత్యేక పూజలు

**సూర్య, వేములవాడ**

బోయినపల్లి మండలం వరదవల్లిలో దత్తాత్రేయ స్వామి వారిని మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా రాష్ట్రం మంచి వర్షాలతో ప్రజలంతా అందరూ ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషా



లతో ఉండాలని వేడుకున్నారు. మిడ్ మానేరు ప్రాజెక్ట్ రావడం వల్ల దత్తాత్రేయ స్వామి ఆలయం చుట్టూ నీరు వచ్చాయని, దత్తాత్రేయ జయంతి దర్శనం కోసం వచ్చే భక్తులకు బోట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేవలం జయంతి రోజు మాత్రమే కాకుండా శాశ్వతంగా బోటు ఏర్పాటు చేసేలా ఇరిగేషన్ వద్ద ఫైల్ పెండింగ్‌లో ఉందని, దత్తాత్రేయ స్వామి ఆశీర్వచనం అందరి పైన ఉండాలని స్వామి వారిని కోరుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సంవత్సరాల ప్రజా పాలన ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని, భవిషత్ లో అనేక కార్యక్రమాలు చేపట్టడానికి ఆశీర్వచనం



కావాలన్నారు.ప్రజాహితం కోరే వారందరికీ ముందుకు తీసుకురావాలని ముఖ్యమంత్రి అనేక సందర్భాల్లో చెప్తున్నారని, రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి గ్రామాల్లో కూడా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

# దత్తాత్రేయ స్వామి దర్శనంకు అన్ని ఏర్పాట్లు

- భక్తుల సౌకర్యార్థం బోటింగ్ ఏర్పాటు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**



బోయినపల్లి మండలం వరదవెల్లి గ్రామంలో దత్తాత్రేయ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకున్నారు.గత మూడు రోజులుగా స్వామి వారిని భక్తులు దర్శించుకుంటున్నారని, ప్రభుత్వం తరుపున భక్తలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.స్వామి వారి దర్శనం కోసం భక్తులకు బోటు సౌకర్యం ఏర్పాటు చేశామని, మన ప్రాంతంలోలోని రాజన్న ఆలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రుల, దేవాదాయ శాఖ మంత్రుల సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. 150 కోట్లతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. భక్తులందరికీ దత్తాత్రేయా స్వామి జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

# బస్సులో చోరీకి పాల్పడ్డ దొంగ అరెస్ట్

- వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి నాగేంద్ర చారి

**సూర్య, రాజన్న సిరిసిల్ల**





ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ తోటి ప్రయాణికుడి బ్యాగు దొంగతనానికి పాల్పడ్డ నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి వెల్లడించారు.డి.ఎస్.పి కథనం వేములవాడకు చెందిన నార్ల శ్రీనివాస్ అనే వ్యక్తి హైదరాబాద్‌కు వెళ్లేందుకు సుమారు నాలుగు లక్షల రూపాయల నగదుతో పాటు ఇతర ఐడెంటి కార్డులు కలిగిన బ్యాగుతో వేములవాడలో బస్సు ఎక్కాడు. బస్సు వెనుక సీట్లో కూర్చొని నగదు ఉన్న బ్యాగును సీటు కింద పెట్టగా అదే బస్సులో ప్రయాణిస్తున్న బండారి బాలరాజు(50) అనే వ్యక్తి బ్యాగును గమనించి చోరీకి పాల్పడి సిరిసిల్ల మండలం చంద్రంపేటలో బస్సు దిగి వెళ్లిపోయాడు. బాధితుడు శ్రీనివాస్ తంగళ్ళపల్లి వద్ద తన బ్యాగు లేదని గమనించి సిరిసిల్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుని ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన సిరిసిల్ల పోలీసులు సీసీ కెమెరాలు ఆధారంగా నిందితుడు బండారి బాలరాజును అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.నిందితుని వద్ద నుండి 3,92,500 రూపాయల నగదును స్వాధీనం చేసుకొని బాధితునికి అప్పగించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ నగదుతో పాటు విలువైన వస్తువులతో బస్సులో ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.చాకచక్యంగా వ్యవహరించి కేసును చేదించి నిందితుడిని అరెస్టు చేసిన సిరిసిల్ల పట్టణ సీఐ కృష్ణ తోపాటు సిబ్బంది శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, నాగరాజ్, రవికుమార్‌లను డిఎస్పి అభినందించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించిన అదనపు కలెక్టర్

- మూడో ఫేజ్ నామినేషన్ కేంద్రాల పరిశీలన

**సూర్య, వేములవాడ**



వేములవాడ అర్బన్ మండలంలోని నాంపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం నిలువలు చూసి, అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ వేగంగా పూర్తి చేసి ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో వేములవాడ తహసీల్దార్లు విజయ ప్రకాశ్ రావు తదితరులు ఉన్నారు.

# లారీలు అందుబాటులో ఉండాలి

- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్
- కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, లారీల కాంట్రాక్టర్లతో సమావేశం

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువలకు అనుగుణంగా లారీలు అందుబాటులో ఉండాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. బోయినపల్లి, కోనరావుపేట మండలాలకు చెందిన కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, లారీల కాంట్రాక్టర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా మండలాల్లో ధాన్యం కొనుగోళ్ళు, నిలువల పై ఆరా తీశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడారు. కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసిన వెంట వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ధాన్యం తరలించేందుకు లారీల కొరత లేకుండా చూసుకోవాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, డీఎం రజిత, డీసీఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తి మండల బీజేపీ సర్పంచ్ అభ్యర్థుల జాబితా విడుదల చేసిన బీజేపీ మండల అధ్యక్షులు

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండలంలో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మండల అధ్యక్షుడు మొకిలే విజేందర్ ఎన్నికలలో భాగంగా మండల ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర పార్టీ మరియు జిల్లా పార్టీ ఆదేశాల మేరకు చందుర్తి గ్రామంలో సిరికొండ శ్రీనివాస్, మల్యాలలో సునీత, కొత్తపేట లో ఊరడి రమేష్, సనుగుల లో గంగిపల్లి అనిత, రామారావు పల్లె లో గంగ సామి, బండపల్లిలో మనోహర్ రెడ్డి, ఎన్గల్ పసుల విజయ, నర్సింగాపూర్లో గంగరాజు లను గెలిపించాలని ఆయన కోరారు.పార్టీ నిర్ణయానికి కట్టుబడి కార్యకర్తలు కలిసికట్టుగా అభ్యర్థులను గెలిపించాలని మొకిలే విజయెందర్ సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, అభ్యర్థులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఏకగ్రీవం

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం జవహర్లాల్ నాయక్ తండా గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భూక్యా హంస, ఉప సర్పంచ్ అభ్యర్థి రాంరెడ్డి ఏకగ్రీవమయ్యారు. ఈ మేరకు పాలకవర్గం శుక్రవారం ఏకగ్రీవం చేసినట్లు ప్రకటించింది. ఏకగ్రీవం చేసినందుకు పాలకవర్గానికి, గ్రామ ప్రజలకు అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి పాటుపడతామని అన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిగా మాలోత్ పుష్పలత-లక్ష్మతి నాయక్

**సూర్య, వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం శాంతినగర్ గ్రామం సర్పంచ్ అభ్యర్థిగా మాలోత్ పుష్పలత-లక్ష్మతి నాయక్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. గ్రామంలో మార్పు తీసుకు రావాలి. గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలి.యువతకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు.



# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి


**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ రూరల్ మండలం పరిధిలో నవంబర్ 30వ తేదీన రాత్రి నగునూరు-జూబ్లీ నగర్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందగా, తీవ్రంగా గాయపడిన చామనపల్లి గ్రామానికి చెందిన రమేష్‌ను చికిత్స నిమిత్తం హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ రమేష్ గురువారం తెల్లవారుజామున మరణించినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.కేసు దర్యాప్తు కొనసాగుతున్నట్లు కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

# సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు ఏకగ్రీవం

**సూర్య,ముస్తాబాద్**

తమ పంచాయతీని ఏకగ్రీవం చేసుకుని ఇతర పంచాయతీలకు ఆదర్శంగా నిలిచారు ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండావాసులు.ఈ మేరకు శుక్రవారం సర్పంచ్, వార్డుమెంబర్లందరినీ ఏకగ్రీవం చేస్తూ తీర్మానించుకున్నారు. తండా గ్రామపంచాయతీ సర్పంచ్గా భూక్య సరిత w/o రవి, కట్టవేణు ఉపసర్పంచ్గా,లకావత్ శ్రీను,నిమ్మల అనిత,రామవత్ సునీత, ధర్మసోత్ రేఖ,లకావత్ స్వరూప,రాగం దేవయ్య,మూడవత్ మౌనిక వార్డ్ మెంబర్లుగా గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

శనివారం 6 డిసెంబర్ 2025




# ఉపసర్పంచ్ పదవి... మోచేతికి బెల్లమే


## - అనుకూలించని సర్పంచ్ రిజర్వేషన్లు - వార్డ్ మెంబర్లకు అధికార ప్రతిపక్షాల ఎర
## - చక్రం తిప్పేది చెక్ పవర్ కోసమే - వార్డులు కులాల వారిగా జోరుగా దావత్‌లు

**సూర్య మల్లాపూర్**

సర్పంచ్ పదవికి పోటీ చేయాలని రంగం సిద్ధం చేసుకుని గతంలో ఓడిపోయిన నాయకులు, నాయకత్వంలో చురుగ్గా ఉండే కొత్త వ్యక్తులు ప్రజలతో మమేకమై పదవి కోసం ఆసక్తిగా ఎదు రుచూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం రిజర్వేషన్లతో జలక్ ఇచ్చింది. మండలంలోని పలు గ్రామాల్లో సర్పంచ్ రిజర్వేషన్ అనుకూలంగా



లేకపోవడంతో పార్టీలో ప్రముఖ పాత్ర పోషించే నాయకులు ఎలాగైనా సరే క్యాడర్ కాపాడుకునే దిశగా పావులు కదుపుతూ కొత్త వ్యూహం పన్నారు. ఆశా వాహులకు అరచేతిలో ఆకాశాన్ని చూపించినట్లు వార్డు మెంబరుగా పోటి చేయ్.. ఉప సర్పంచ్ పదవి నీకే..అంటూ అధికార,ప్రతిపక్షాల నాయకులు ఆశావాహులకు మోచేతి కి బెల్లం' పెట్టిన తీరు గ్రామాల్లో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. అయితే సర్పంచ్, ఎంపిటీసి స్థానాలకు పోటి చేయాల్సిన నాయకులు తాము చెప్పింది వింటారు అనే భావన కలిగిన కార్యకర్తలతో వార్డ్ మెంబర్ గా పోటి చేయించడానికి.. అటూ అధిష్టానానికి విన్నపాలు, ఇటూ క్యాడర్ లో చీకటి ఒప్పందాలు, ప్రత్యర్థులు సైతం ఒక్కటై చక్రం తిప్పడానికి గల కారణం ఉపసర్పంచ్ పదవికి చెక్ పవర్ కలిగి వుండడమే. దీంతో క్రేజ్ పెరిగిన ఉప సర్పంచ్ పదవికి నేనంటే నేను అని పల్లెల్లో వార్డు మెంబర్ల ప్రచారం జోరందుకుంది. వార్డులు, కులాల వారిగా విభజించి మందు,




విందులతో దావత్‌లు ఎర్పాటు చేస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అయితే ఎవరికి చెప్పకు అన్న రహస్యం ఊరంతా పాకినట్లు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు వార్డ్ మెంబర్ లకు ఇచ్చిన ఉపసర్పంచ్ పదవి హామి ఆయా గ్రామాల్లో చర్చనీయాంశంగా మారింది.

# పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు

## - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఎన్నికల నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జోనల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫారం14 అందించిన ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించి ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని, పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న ఓటర్ వివరాలు ఓటరు జాబితాలో మార్క్ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన పోలింగ్ అధికారులందరూ విధులకు హాజరయ్యే విధంగా పర్యవేక్షించాలని అన్నారు.



ప్రతి పోలింగ్ కేంద్రం పరిధి లో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాటులో చేసుకోవాలని అన్నారు. పోలింగ్ రోజున ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్దకు చేరుకునేలా చూడాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్దే స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి కౌంటింగ్‌కు చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలోని మొదటి విడత పోలింగ్ నందు 4 సర్పంచ్ స్థానాలు, 349వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని, 118 గ్రామ పంచాయతీలు,823 వార్డులకు డిసెంబర్ 11న పోలింగ్ నిర్వహించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. పంచాయతీ ఎన్నికలు జరిగిన రోజే ఉపసర్పంచ్ ప్రక్రియ ముగిసే విధంగా చర్యలు తీసుకోవాలని, 50 శాతం కంటే ఎక్కువ వార్డు సభ్యులు అందుబాటులో ఉండేలా ముందస్తుగానే వారికి సమాచారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, డిపివో రఘు వరన్, నోడల్ అధికారులు రేవంత్,రవి కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంతో కలిసి పని చేసే వారికి మద్దతు

## - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య సారంగాపూర్**

ప్రభుత్వంతో కలిసి పనిచేసే వారికి ప్రజలు మద్దతు ఇవ్వాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. సారంగాపూర్ మండలంలోని భీమారెడ్డి గూడెం,నాయకపు గూడెం గ్రామాల్లో సర్పంచ్ స్థానాలతో పాటు వార్డు సభ్యులకు ఒక్కొక్క నామినేషన్ వచ్చి ఏకగ్రీవం అయినందున ఆయా గ్రామాల సర్పంచులు,వార్డు సభ్యులకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శాలువ కప్పి సన్మానించారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ ఏకగ్రీవం అయిన గ్రామాలకు 10 లక్షలు నిధులు మంజూరు చేస్తా హామీ ఇచ్చారు. గ్రామాల్లో ప్రజలు కలిసి ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఏకగ్రీవ గ్రామాలు నియోజకవర్గానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. మరిన్ని గ్రామాల ఏకగ్రీవానికి నాయకులు పెద్దలు చొరవ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి,సర్పంచ్‌లు మైనేని ప్రమీల నరేష్,నాయకపు గూడెం సర్పంచ్ కొత్తూరు పుష్ప నాథ్,ఉప సర్పంచ్ రవీందర్, వార్డు సభ్యులు,మాజీ ఎంపిటిసి లక్ష్మణ్,నాయకులు శేఖర్ గౌడ్,జగన్ మహేష్, అంజి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పీఎం శ్రీ స్కూల్స్ స్పోర్ట్ మీట్ ప్రారంభం

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో జిల్లా స్థాయి పీఎం శ్రీ స్కూల్స్ స్పోర్ట్ మీట్ జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ బి. ఎస్ లత శుక్రవారం ప్రారంభించారు. జగిత్యాల జిల్లాలోని 16 పీఎం శ్రీ స్కూల్స్ నుండి సుమారు 900 మంది విద్యార్థులు కబడ్డీ,కోకో, వాలిబాల్ ఫుట్ బాల్ ఆటలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఆటలు ఆడడం ద్వార విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని,ఆటలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్థాయని తెలిపారు. జగిత్యాల జిల్లా విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబరచి జిల్లా పేరును



నిలబెడుతున్నారని ప్రశంసించారు. వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ఆటల్లో ప్రావీణ్యం కనబరిచేలా మంచి తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి కె.రాము, జిల్లా సెక్టారియల్ అధికారి కొక్కుల రాజేష్, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ చక్రధర్, పెటా అధ్యక్షుడు విశ్వ ప్రసాద్, పిడుగు భాస్కర్, కృష్ణ ప్రసాద్, అంజయ్య పాల్గొన్నారు.

# విమానాల ఆలస్యం, రద్దులపై అయ్యప్ప భక్తుల ఇబ్బందులను కేంద్రం పరిష్కరించాలి

## - తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఇండిగో విమానాల ఆలస్యం, రద్దులపై అయ్యప్ప భక్తుల ఇబ్బందులను కేంద్రం పరిష్కరించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం కేంద్ర సివిల్ ఏవియేషన్ మినిస్టర్ రామ్మోహన్ నాయుడుతో మాట్లాడి, ఇండిగో విమానాల ఆలస్యం రద్దుల వల్ల ప్రయాణికులు ముఖ్యంగా అయ్యప్ప భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అయప్ప భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడమని ఆమె విజ్ఞప్తి చేసి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. మినిస్టర్ రామ్మోహన్ నాయుడు సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తారని, అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## కనుల పండుగగా గుంటు పెరుమాళ జాతర

### - గుంటు పెరుమాండ్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కృష్ణారావు

**సూర్య కోరుట్ల రూరల్**



పట్టణ కట్ట క్రింద గల శ్రీ వెంకటేశ్వర స్వామి, గుంటు పెరుమాండ్లు జాతర మహోత్సవం శుక్రవారం కోరుట్ల పట్టణ విలీన గ్రామమైన ఎకిన్ పూర్ గ్రామస్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి రథోత్సవంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఆ వెంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పంటి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, ఆలయ అర్చకులు చింత సునీల్ స్వామి, బ్రహ్మన్నగారి శంకర్ శర్మ, ఫణీంద్ర శర్మ అరుణ్ శర్మ, కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు, కార్యకర్తలు, కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఎకిన్ పూర్ గ్రామస్తులు, మహిళలు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు బాటలో చెరుకూరి జ్యోతి

**సూర్య మేడిపల్లి**



మొదటి విడత ఎలక్షన్లలో భాగంగా మండలంలోని కొండాపూర్ గ్రామంలో సర్పంచ్ బరిలో ఉన్న చెరుకూరి జ్యోతి ఉంగరం గుర్తుతో గ్రామంలో ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. గ్రామం లోని అన్ని వార్డులలో అత్యధిక మెజార్టీతో గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయి. గ్రామంలోని పేదింటి ఆడబిడ్డగా బడుగు బలహీన వర్గాల బాధ లు తెలిసిన జ్యోతి సర్పంచ్ పదవి వరిస్తే పేదలకు తగిన న్యాయం జరుగుతుందని గ్రామ ప్రజలు అనుకుంటున్నారు. గ్రామానికి సేవ చేసే వ్యక్తిగా గుర్తింపు పొందుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించాలని అభ్యర్థిస్తూ ముందుకు సాగుతున్నారు.

# దుష్ప్రచారాలు వ్యాప్తి చేయవద్దు...

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**

సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవుతున్నట్లు పంచాయతీ ఎన్నికలకు సంబంధించి హైకోర్టు నుంచి ఎటువంటి ఆదేశాలు తనకు అందలేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.రామగిరి మండలం పెద్దంపేట గ్రామ సర్పంచ్ ఎన్నికల విషయంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు దుష్ప్రచారాలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారని దీనిని నమ్మవద్దని కలెక్టర్ తెలిపారు. పెద్దంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి



చింతపట్ల సుహాసిని దాఖలు చేసిన నామినేషన్ ను తిరస్కరించిన, కలెక్టర్ మరియు ఎలక్షన్ అధికారులపైన తెలంగాణ హై కోర్టును ఆశ్రయించగా, వాదనలు విన్న గౌరవ హైకోర్టు నామినేషన్ ను అనుమతించమని తనను ఆదేశించిందని తప్పుడు వార్తలు వస్తున్నాయని హైకోర్టు నుంచి ఇప్పటివరకు తనకు ఎటువంటి ఆదేశాలు అందలేదని కలెక్టర్ పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మొదటి విడత పోలింగ్ జరిగే మండలాలలో నేడు పర్యటించడం జరిగిందని, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎటువంటి కోర్టు ప్రొసీడింగ్స్‌కు హాజరు కాలేదని, జిల్లా కలెక్టర్, పంచాయతీ ఎన్నికల విషయంలో అసత్య ప్రచారాలు వ్యాప్తి చేసే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఎవరు తప్పుడు వార్తలు వ్యాప్తి చేయవద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# న్యాయవాదులపై అవాస్తవాలను ప్రచారంచేస్తే సహించబోము

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లా కేంద్రంలోనే జిల్లా కోర్టును ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన వివాదం రోజుకో కొత్తమలుపు తిరుగుతోంది. ఆరోపణలు ప్రత్యారోపణలతో న్యాయవాదులు రాజకీయాన్ని తలపిస్తున్నారు. రెండువర్గాలుగా విడిపోయిన న్యాయవాదులు కోర్టు నిర్మాణంపై ఎవరి వాదనలను వారు వినిపిస్తున్నారు. శుక్రవారం తాజాగా నూతన అధ్యక్షుడు ఠాకూర్ అజయ్ క్రాంతి సింగ్ నేతృత్వంలో న్యాయవాదులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోటగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ, అవిశ్వాస తీర్మాణం పెట్టలేదని, మాజీ అధ్యక్షుడుని తొలగించలేదని కేవలం తాత్కాలికంగా మాత్రమే అధ్యక్షుడిపై ఏడాది కాలం పాటు సస్పెన్షన్ వేటు వేయడం జరిగిందని వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా సభ్యులకు సరైన సమాచారంలేకుండా, వ్యక్తిగత ప్రయోజనాలకోసం పనిచేయడం వల్లే మెజారిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి, లకిడి భాస్కరుని అధ్యక్ష్య పదవి నుండి తప్పించడం జరిగిందని తెలిపారు. రాఘవాపూర్ వద్ద కోర్టు నిర్మాణం చేపట్టే తీర్మాణంపై బార్ అసోసియేషన్ సభ్యులెవరు సంతకాలు చేయలేదని, ఆది నుంచి ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నమని స్పష్టం చేశారు. అసోసియేషనుతో సంబందంలేని వ్యక్తులతో సంతకాలు చేయించి అట్టి తీర్మాణాన్ని జిల్లా కలెక్టరుతో పాటు ఇతర అధికారులకు మాజీ అధ్యక్షుడు లకిడి భాస్కర్ సమర్పించారని పేర్కొన్నారు. మాజీ అధ్యక్షుడు ఇలాంటి నీచరాజకీయాలకు పాల్పడుతూ కులంకార్డును వాడుతున్నాడని మండిపడ్డారు. తమది న్యాయవాదకులమని అసత్య ప్రచారలు చేస్తే శాశ్వత బహిష్కారానికి గురికావల్సి వస్తుందని శ్రీనివాస్ హెచ్చరించారు.


**- జిల్లాకేంద్రంలోనే కోర్టు ఉండాలి**

జిల్లా కేంద్రంలో యే చోటైనా సరే కోర్టు నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని, అలా కాదని తమ స్వార్థంకోసం రాఘవాపూరులో కోర్టు ప్రతిపాదనలను అమలుచేస్తే ఎదురిస్తామని న్యాయవాదులు స్పష్టం చేశారు. ఈ సమావేశం లో సభ్యులు రెడ్డి శంకర్, బొంకూరి శంకర్, ఠాకూర్ క్రిష్ణ క్రాంతిసింగ్, మామిడిపల్లి శ్రత్ కుమార్, లవన్ కుమార్, రెడ్డి నర్సింగ్, తాని నరేష్, ఆసరి రమేష్ యాదవ్, ఉద్దెండ నవీన్, పాతర్ల శివ, బోండ్ల గణేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను సందర్శించిన జిల్లా వైద్యాధికారి వాణిశ్రీ

**సూర్య-గోదావరిఖని**

పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులను శుక్రవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.వాణిశ్రీ సందర్శించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ రిన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకున్న సుగుణ డెంటల్ క్లినిక్, సత్య డెంటల్ క్లినిక్, స్కానింగ్ సెంటర్ కలిగి ఉన్న జెమినీ నర్సింగ్ హోమ్, శ్రీదేవి నర్సింగ్ హోమ్, సురేఖ హాస్పిటల్ లలో తనిఖీలు నిర్వహించారు. స్కానింగ్ డేటా, ఫారం-ఎఫ్, సంబంధిత రికార్డులను పరిశీలించారు. గర్భస్త శిశువు లింగ నిర్ధారణ చేయడం ప్రీ-కన్సెప్షన్ అండ్ ప్రీ-నాటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ చట్టం-1994 ప్రకారం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. పుట్టబోయే పిల్లలు ఆడ అయినా, మగ అయినా సమానమే అన్న భావన ప్రజల్లో కలిగించాలని



అన్నారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని ఎస్.ఎన్.సి.యు లో నవజాత శిశువుల చికిత్స విధానాన్ని పరిశీలించారు. పిల్లల వైద్య నిపుణుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజీవ్, నర్సింగ్ ఆఫీసర్ సువర్ణ, ల్యాబ్ ఇన్చార్జ్ శివ, ఇతర పిల్లల వార్డు సిబ్బందితో కలిసి 'సంకల్ప్' కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ జిల్లా వైద్యాధికారిని వాణిశ్రీ మాట్లాడుతూ నవజాత శిశువుల మరణాల్ని తగ్గించడం సంకల్ప్ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. తక్కువ బరువుతో పుట్టిన శిశువులు, నెలలు నిండక ముందే పుట్టిన శిశువులపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు. కంగారూ మదర్ కేర్ విధానంపై తల్లులకు అవగాహన కల్పించాలి, ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయిన శిశువుల ఫాలోఅప్ను క్షేత్ర స్థాయి సిబ్బందిచే గృహ సందర్శనల ద్వారా జరిగేలా చూస్తామని తెలిపారు. అదే విధంగా అడ్డగుంటపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సిబ్బంది హాజరు రిజిస్టర్ను పరిశీలించారు. ప్రతి మంగళవారం మహిళా ఆరోగ్య కేంద్రాన్ని నిర్వహించేందుకు అవసరమైన ప్రతిపాదనలను పంపిస్తామని తెలిపారు. వాణిశ్రీ వెంట ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి.శ్రీరాములు, డాక్టర్ లక్ష్మీ భవానీ, వెంకటేశ్వర్లు ఉన్నారు.

## దర్శకుడు సంపత్ నందిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య ఓదెల**

ఓదెల మండల కేంద్రానికి చెందిన ప్రముఖ సినిమా దర్శకుడు సంపత్ నంది తండ్రి నంది కిష్టయ్య కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, పెద్దకర్మ కార్యక్రమం ఓదెలలో శుక్రవారం కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి, సంపత్ నందికి మనో ధైర్యాన్ని కల్పించిన మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, పుట్ట మధుకర్ వారి వెంట మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్, BRS నాయకులు ఉన్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి అండగా మాజీ ఎమ్మెల్యే దాసరి

**సూర్య ఓదెల**

ఓదెల గ్రామానికి చెందిన వార్త పత్రిక విలేఖరి చెరుకు శంకరయ్య కుమారుడు చెరుకు గణేష్ ఇటీవల అకాలమరణం చెందడంతో మానసికంగా కుంగిపోయిన శంకరయ్య కుటుంబాన్ని శుక్రవారం రోజు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరామర్శించారు. గణేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు."కొడుకును కోల్పోవడం ఏ తండ్రికైనా భరించలేని బాధ ఉంటుందని, మీ కుటుంబానికి నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన అన్నారు.

## విద్యార్థుల అక్రమ అరెస్టును ఖండించిన విప్లవ రచయితల సంఘం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మారేడుమిల్లిలో గత నెల 18న జరిగిన ఎన్కౌంటర్‌పై నిజ నిర్ధారణ కోసం వెళ్తున్న అఖిల భారత విశ్వవిద్యాలయ విద్యార్థుల బృందాన్ని అరెస్టు చేయడాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా విప్లవ రచయితల సంఘం తీవ్రంగా ఖండించింది. ఎన్కౌంటర్ పై నిర్జనిర్ధారణ కోసం ఏపీ సర్కారుతో పాటు డీజీపీకి బహిరంగ లేఖ రాసినప్పటికీ విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తప్పుబట్టారు. విప్లవ రచయితల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి బాలసాని రాజయ్య మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు రాజ్యాంగ విలువలు, హక్కులు కాలరాస్తున్నారని మండిపడ్డారు. ఎన్కౌంటర్‌పై అధ్యయనం చేస్తే బూటకపు ఎన్కౌంటర్ అని తేడా తెల్లం అవుతుందని ఉద్దేశంతో విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు.చింతూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వారు వెళుతున్న వాహనాలను ఆపి విద్యార్థులను అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు పోలీస్ స్టేషన్‌లో అక్రమంగా నిర్బంధించారని, అందరూ దీన్ని తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రమాదవశత్తు గడ్డి ట్రాక్టర్ దగ్ధం

**సూర్య ఎలిగేడు**



మండలం లోని సుల్తాన్ పూర్ గ్రామంలో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో గడ్డి లోడ్‌తో వెళ్లుతున్న ట్రాక్టర్‌కు ప్రమాదవసత్తు మంటలు అంటుకొని దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సుల్తాన్ పూర్ లోని రేగుల గడ్డ ప్రాంతం నుండి శివపల్లికిగడ్డి లోడ్ వెళ్లుతున్న ట్రాక్టర్ ఆకస్మాత్తుగా మంటలు అంటుకొని మంటలు ఎగిసి పడడంతో డ్రైవర్ గమనించి ట్రాక్టర్‌ను రహదారిపై నిలిపి వేశాడు. ఈ మంటల్లో గడ్డితో పాటు ట్రాలీలో ఇంజను టైర్లు కాలిపోయినాయని తెలిపారు.

## ప్రజాభిప్రాయ సేకరణ సహకరించాలి

**- పోలీస్ కమిషనర్‌ను కోరిన జిఎం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝని వారి కార్యాలయం నందు శుక్రవారం రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 19న రామగుండం-3 ఏరియాలోని ఓసీపీ-1 ఉపరితల గనికి సంబంధించిన పర్యావరణంపై జరగబోయే ప్రజాభిప్రాయ సేకరణ విషయమై తెలియపరచి చర్చించారు. ఈ కార్యక్రమానికి సహకరించాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు కమిషనర్‌ని కోరారు.

## మంథని డిపో బస్సుల కోసం ప్రయాణికుల పడిగాపులు

**- రెండు గంటల పాటు మంథని-పెద్దపల్లి రహదారిపై అవస్థలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని డిపోకు చెందిన బస్సులు సమయానికి రాకపోవడంతో ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మంథని-పెద్దపల్లి ప్రధాన రహదారిపై విద్యార్థులు, ఉద్యోగులు, రోజువారీ ప్రయాణికులు గంటల తరబడి వేచి చూడటం స్థానికులకు ఆందోళన కలిగించింది. ఉదయం 07.00 గంటల నుంచి 09.00 గంటల వరకు ఏ ఒక్క బస్సు రాకపోవడంతో బస్టాండ్‌తో పాటు హైవేపై కూడా ప్రయాణికుల రద్దీ పెరిగిపోయింది. పలువురు ప్రయాణికులు స్వయంగా ఆటోలు, ప్రైవేటు వాహనాలు అందుబాటులో లేక ఇబ్బందుల్లో పడ్డారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఆలస్యంగా చేరగా, ఉద్యోగులు కార్యాలయాలకు వెళ్లడంలో పెద్ద ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రయాణికులు మాట్లాడుతూ "రోజూ ఇదే పరిస్థితి. బస్సులు టైం టేబుల్ ప్రకారం రావడం లేదు. అధికారులు చర్యలు తీసుకోవాలి" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రయాణికుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని టిజిఆర్ టిసి అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని బస్సుల రాకపోకలను సక్రమంగా అనుసరించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. సమయపాలన లో లోపాలు కొనసాగితే పెద్ద సంఖ్యలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరించారు.

# వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను పెంపొందించుకోవాలి

## - నాబార్డ్ సేవలను అభినందిస్తున్న రైతులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రైతులు వ్యవసాయంతోపాటు పాడి పరిశ్రమను పెంపొందించుకున్నట్లయితే మరింత ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చు అని మామునూరులోని లైవ్ స్టాక్ రీసెర్చ్ స్టేషన్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ వెంకట రమణ తెలిపారు.నాబార్డ్ వారి సహకారంతో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలోని పొన్నం గుట్ట మల్లికార్జున స్వామి రైతు ఉత్పత్తిదారుల సంఘం నుండి 25మంది మహిళా రైతులను లైవ్ స్టాక్ రిసెర్చ్ మామునూర్ వరంగల్ జిల్లాకు క్యాట్ ఎక్స్పోజర్ విద్యుత్ కెపాసిటీ బిల్డింగ్ అడాప్షన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ శిక్షణ కార్యక్రమం ద్వారా మామునూరులోని లైవ్ స్టాక్ రీసెర్చ్ స్టేషన్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతోపాటు పాడి పరిశ్రమ ఉంటేనే వారు ఆర్థికంగా అభివృద్ధి చెందగలుగుతారన్నారు.ఈ రోజులలో పాడి పరిశ్రమకు మన తెలంగాణ రాష్ట్రంలో చాలా అవసరం ఉన్నదని, భారతదేశంలో తెలంగాణ పాల ఉత్పత్తిలో ఏడవ స్థానంలో ఉందన్నారు.నాబార్డ్ సహకారంతోనే డెయిరీ ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేయడం శుభసూచకమని,ఈ డైరీ ఫ్ పిఓ ద్వారా పాలు,పాల ఆధారిత ఉత్పత్తులు తయారు చేయడం ద్వారా పెరుగు ,నెయ్యి, మజ్జిక వీటితోపాటు బాదం మిల్క్,పాలతో పాలకోవా విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా డైరీ ఫ్ పిఓకు ఎక్కువ ఆదాయం రావడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా పసుపు పోషణలో సూపర్ నేపియర్,కోవెన్యోర్ జింకోన జింగ్రాజ్ ఈ రకాల పశు మేతలో ఇవి మేలు రకాలైన జాతులు వీటి ద్వారా అధిక పాల ఉత్పత్తిని గేదెలు ఇవ్వగలుగుతాయన్నారు.గేదెలలో ముర్రే జాతి గేదెలు, జింగ్రాజ్ ఈ గేదెలు రోజుకు 10 నుండి 20లీటర్ల పాలను ఇవ్వగలుగుతాయని,వీటి ద్వారా రోజుకు 500నుంచి 1000రూపాయల ఆదాయము డైరీ ఎఫ్ఈఓ రైతులకు రావడం జరుగుతుందన్నారు.దాన విషయంలో కూడా మినరల్ మిక్స్ రేషియో దానాలు వాడాలి దీని ద్వారా పాలలో ఎక్కువగా ఫ్యాట్ శాతం రావడం జరుగుతుందన్నారు.డాక్టర్ నిహాల్ మాట్లాడుతూ డైరీ ఫార్మ్ లో తీసుకోవాల్సిన మెలుకువలు పశు పోషణలో జాగ్రత్తలు వాటికి సంబంధించిన వ్యాధుల గురించి పొదుపు వ్యాప్ కాదు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్,జన వికాస కోఆర్డినేటర్ పెసరి రాజు,బైరి రాజేష్ కన్నా,తోట సోమేశ్వర్, పొన్నగుట్ట ఎపిఓ చైర్మన్ మల్లేశం,బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు బీరయ్య అంజయ్య రాజేశం కొండల్ రెడ్డి వీరితో పాటు 25మంది మహిళా రైతులు పాల్గొన్నారు.

# సిర్సపల్లిలో యువకుని ఆత్మహత్య

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో కొక్కొండ అభినయ సుధన్ (20) అనే యువకుడు ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని గ్రామస్తులు తెలిపారు. వారి కథనం ప్రకారం... కొక్కొండ రమేష్-రజితల కుమారుడైన అభినయ సుధన్ ఇంట్లో బాత్రూంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతడిని హుజురాబాద్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అభిలాష్ మృతికి కారణాలు తెలియ రాలేదు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అభివృద్ధి చేసి చూపిస్తా...

## - సర్పంచ్‌గా అవకాశం ఇవ్వండి - గెల్లు ఐలయ్య యాదవ్

**సూర్య, వీణవంక**



నన్ను గెలిపిస్తే ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని గెల్లు ఐలయ్య యాదవ్ తెలిపారు.శుక్రవారం వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామ సర్పంచ్ గా గెల్లు ఐలయ్య యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ వేసే సందర్భంలో గ్రామ ప్రజలతో పాటు ఊరేగింపుగా డప్పు చప్పుళ్ల మధ్య వెళ్లి రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తా అని, స్థానికంగా తాను ప్రజల్లోనే ఉంటూ గ్రామ యువత సమక్షంలో అభివృద్ధి పనులు చేపడతానని, గ్రామంలో ఇండ్లు లేని పేద వారికీ ఇండ్ల నిర్మాణాలకు కావాల్సిన నిధులు వచ్చేలా చూస్తానని, గ్రామంలో సమస్యలు త్రాగు నీరు, రోడ్లు, మురికి కాలువలు మరిన్ని సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించేలా తగు చర్యలు తీసుకొంటాను అని ప్రజలకు తెలియజేశారు. యువత ఆలోచించి ఓటు వేయాలని పేర్కొన్నారు.



# ఈటెల వీరాభిమాని గుండెపోటుతో మృతి

## - బిజిగిరి షరీఫ్ గ్రామంలో విషాదఛాయలు

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన బీజేపీ ప్రస్తుత ఎంపీ ఈటల రాజేందర్ వీరాభిమాని అయిన అమీర్ పాషా (35), గుండెపోటుతో మరణించారు. అతనికి భార్య, ముగ్గురు ఆడ పిల్లలు ఉన్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన అమీర్ పాషా దినసరి కూలీగా రోజువారి పనులు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు.మొదట్నుంచీ హుజురా బాద్ మాజీ ఎమ్మెల్యే,మాజీ మంత్రి,ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌కు వీరాభిమానిగా వుంటూనే పార్టీ కోసం పనిచేస్తూ, ఈటెల ఆదేశానుసారం అహర్నిశలు కష్టపడి తనదైన ముద్రను వేశారు. హుజురా బాద్ ఉప ఎన్నికల్లో సైతం రాత్రింబవళ్ళు ఈటెల గెలుపే లక్ష్యంగా గడప గడపకు ప్రచారం చేసి ఈటెల గెలుపులో తన పాత్రను పోషించారు.స్థానిక సంస్థల ఎన్నికల భాగంగా బీజేపీ అభ్యర్థుల పక్షాన నిలిచి ప్రచారం చేస్తూ గురువారం మధ్యాహ్నం అలసిపోయి తన ఇంటికి వచ్చి హఠాత్తుగా గుండె పోటుతో మృతిచెందారు.దీంతో ఒక్కసారిగా గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.నిరుపేద కుటుంబానికి చెందిన అమీర్ పాషా కుటుం బాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని,వారి కుటుంబానికి ప్రభుత్వ పథకాల నుండి రావల్సిన సహాయాన్ని అందించాలని, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి ఆర్థిక సహాయాన్ని అందించాలని గ్రామ ప్రజలు కోరారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

## - బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య, గన్నేరువరం**



రెండేళ్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆరోపించారు. మండలంలో వివిధ పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరిన సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ ప్రజా పాలన పేరిట ఉత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటు అని, హామీలు ఇవ్వడమే తప్ప ప్రభుత్వంగా చేయడానికి ఏమీలేదని విమర్శించారు. కేంద్ర నిధులతోనే గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ వంటి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వాటిని తమ ఖాతాలో వేసుకోవడం కాంగ్రెస్ మోసం అని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని, కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారంతో గ్రామాల అభివృద్ధి బాధ్యత బీజేపీ తీసుకుంటుందని తెలిపారు. మానేరు నది వంతెన నిర్మాణం కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రత్యేకంగా కృషి చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సందవేణి ప్రశాంత్ యాదవ్ సహా బీఆర్ఎస్‌కు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# విభేదాలు సృష్టించవద్దు - ప్రలోభాలకు లొంగవద్దు

## - తిమ్మాపూర్ ఎస్ఐ కదిరే శ్రీకాంత్ గౌడ్

## - ఎన్నికల నియమావళిపై అవగాహన కార్యక్రమం

**సూర్య, తిమ్మాపూర్**



సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో తిమ్మాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రం, పోరండ్ల గ్రామాలలో ఎన్నికల నియమావళిపై అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఎల్ఎండి కాలనీ ఎస్ఐ కదిరే శ్రీకాంత్ గౌడ్ గ్రామస్తులకు ప్రవర్తనా నియమావళి, పాటించవలసిన నిబంధనలను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వర్గాలు, విభేదాలు సృష్టించడం చట్ట విరుద్ధమని హెచ్చరించారు. మద్యం, నగదు, ఇతర ఉచితాల రూపంలో వచ్చే ప్రలోభాలకు ఓటర్లు లొంగకూడదని సూచించారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని చెప్పారు.ఎన్నికల సమయంలో సామాజిక మధ్యమాల్లో అభ్యంతరకర పోస్టులు షేర్ చేసినా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. నిష్పక్షపాతంగా, భయభ్రాంతులు లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించాలని ఎస్ఐ పిలుపునిచ్చారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**సూర్య, కరీంనగర్**





కరీంనగర్ రూరల్ మండలంలో శుక్రవారం రూరల్ పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఫ్లైఓవర్ బ్రిడ్జి, బొమ్మకల్ గ్రామం వద్ద అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే దుర్శేడ్ గ్రామానికి చెందిన అల కుంట్ల వెంకటనర్సు మరియు సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన నాగపురి శ్రీనివాస్ అనువారు ఎటువంటి అనుమతులు లేకుండా మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తమ ట్రాక్టర్ల నందు కరీంనగర్ వైపుగా తరలిస్తుండగా కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి అట్టి ట్రాక్టర్లను సీజ్ చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపనైనది. మరియు ఎం.ఆర్.ఓ ముందు లక్ష రూపాయల పూచీకత్తుపై బైండోవర్ చేయడమైనది అని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# షాలేము ప్రార్థన మందిరం ఘనంగా ప్రారంభం

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన క్రైస్తవుల షాలేము ప్రార్థన మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పాస్టర్లు, భక్తులు పాల్గొన్నారు.ప్రారంభోత్సవంలో భాగంగా ఈ మందిరాన్ని దైవజనులు కే.ఎం. శ్యాంసన్, హెబ్రోను, హైదరాబాద్ వారు పరిశుద్ధపరిచారు. ఈ సందర్భంగా ఆయన బైబిల్ లోని "నా దృష్టియు నా మనస్సును ఎల్లప్పుడు అక్కడ ఉండును" అనే వాక్య భాగాన్ని ఉటంకించారు. అలాగే పాటలు పాడి, వాక్యము బోధించి, ప్రత్యేక ప్రార్థనతో మందిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా స్థానిక పాస్టర్ జోనాతాన్ మాట్లాడుతూ... ఈ కార్యక్రమానికి విచ్చేసిన రూతు ప్రసాద్, షాలోము ప్రసాద్ (బేతేల్, కరీంనగర్) తో పాటు వివిధ గ్రామాల నుండి వచ్చిన పాస్టర్లకు, వారి సంఘస్తులకు, కూడి వచ్చిన ప్రజలందరికి తన కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రశాంత వాతావరణంలో స్థానిక సంస్థల ఎన్నికలు

**సూర్య, గొల్లపల్లి**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి, శ్రీరాములపల్లి, గుంజపడుగు, చిలువకోడూరు నామినేషన్ సెంటర్లన్, మరియు పోలింగ్ లోకేషన్స్ ను జగిత్యాల అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి పరిశీలించారు.ధర్మపురి నియోజకవర్గంలో మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ లు జరుగుతున్న సందర్భంగా శుక్రవారం జగిత్యాల అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి గొల్లపల్లి మండలంలోని గొల్లపల్లి, శ్రీరాములపల్లి, గుంజపడుగు మరియు చిలువకోడూరు నామినేషన్ కేంద్రాలను మరియు పోలింగ్ సెంటర్లను సందర్శించి భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించి, సిబ్బందికి తగు సూచనలను సూచించారు. అడిషనల్ ఎస్పీ వెంట గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీల్లో విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

## - శుక్రవారం సభలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య, తిమ్మాపూర్**

అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య బోధించడంతో పాటు పిల్లల ఆరోగ్యం, పోషణపై అంగన్వాడీ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారిస్తారని, అందువల్ల అంగన్వాడిలో పిల్లలను చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళా భివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అలుగునూర్‌లోని కాకతీయ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన శుక్రవారం సభకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటపాటలతో కూడిన అంగన్వాడీ విద్య పిల్లల భవిష్యత్తుకు ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. అంగన్వాడీల్లో పిల్లల బరువులు, ఎత్తు కొలుస్తూ వారు పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా చూస్తారని అన్నారు. పోషకాహారంతో పాటు ఆలనా పాలన చూసే అంగన్వాడి కేంద్రాలలో



పిల్లలను చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానాలు, ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయని, బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఈ కేంద్రాల నుంచి ఉచితంగా మందులు స్వీకరించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలు 4 ఏ. ఎన్. సి పరీక్షలు చేయించుకోవాలని, ఎంతో ఖరీదైన టీఫా వంటి స్కానింగ్ సౌకర్యం కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య పరీక్షలు, ప్రసవాలు చేయించుకోవడం ద్వారా డబ్బు ఆదాతో పాటు ఆరోగ్యం బాగుంటుందని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, మెప్మా పీడీ స్వరూపారాణి, సిడిపిఓ శ్రీలత, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, డిహెచ్ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ శ్రీలత, సఖి కేంద్రం అడ్మిన్ లక్ష్మి, మెప్మా డీఎంసీ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికులకు, విద్యార్థులకు ప్రత్యేక దంత వైద్య క్యాంపులు

## - క్యాంపుల నిర్వహణకు ప్రణాళిక రూపొందించాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలోని పారిశుద్ధ్య కార్మికులు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక దంత వైద్య క్యాంపుల ద్వారా ఉచిత వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రభుత్వ దంత వైద్యుల బృందాన్ని ఆదేశించారు. ఇందుకు అవసరమైన ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి దంత వైద్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ కార్పొరేషన్, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లోని పారిశుద్ధ్య కార్మికులు, మల్టీ పర్పస్ వర్కర్లకు ప్రత్యేక క్యాంపు ద్వారా ఉచిత దంత వైద్య



పరీక్షలు చేయాలని అన్నారు. కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, మోడల్ స్కూల్, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులందరికీ దశలవారీగా దంత వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. దంత సమస్యలు ఎక్కువగా ఉన్న వారిని గుర్తించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తదుపరి చికిత్స అందజేయాలని అన్నారు. ఇందుకోసం ఒక ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. క్యాంపుల నిర్వహణ, చికిత్స కోసం అవసరమైన దంత వైద్య సిబ్బందిని జిల్లాలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల నుండి డిప్యూటేషన్ ద్వారా వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దంత వైద్యులు అందించిన సేవల ప్రగతి నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. సమావేశంలో ప్రభుత్వ దంత వైద్య అధికారులు రవి ప్రవీణ్ రెడ్డి, రణదీప్, ప్రవీణ్, రాజు, సతీష్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలకు

# ఎంపికైన పారమిత విద్యార్థులు

**సూర్య, కరీంనగర్**



ఇటీవల కరీంనగర్ పట్టణంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో నగరంలోని పారమిత విద్యా సంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి మొదటి స్థానాలు కైవసం చేసుకుని రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ మనక్ పోటీలకు మరియు రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలకు ఎంపికయ్యారని పారమిత విద్యాసంస్థల డైరెక్టర్ అనుకర్ రావు తెలిపారు. ఇందులో భాగంగా పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎ. వికాస్, పారమిత ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎం.హరినాథ్ రెడ్డి రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ పోటీలకు ఎంపికయ్యారు. అదేవిధంగా జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మిహా ముభారక్ వ్యర్థ పదార్థాల నిర్వహణ అనే అంశంపై, పారమిత ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న 8వ తరగతి చదువుతున్నక. రుగ్వేద్ "ఆరోగ్యం పరిరక్షణ"అనే అంశంపై, అద్భుత ప్రదర్శన ఇచ్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ పోటీలకు, వైజ్ఞానిక ప్రదర్శనలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు,డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, ప్రాచీ, వినోద రావు, వి.యు. యం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, గోపీకృష్ణ, బాలాజీ, సమన్వయకర్తలు, గైడ్ టీచర్స్ లలిత్ మోహన్ సాహు, అంజన్ కుమార్, మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# ఘనంగా సరస్వతీ మాత దత్త పౌర్ణమి యజ్ఞం

**సూర్య, కరీంనగర్ టౌన్**



స్థానిక కరీనగరంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో దత్త పౌర్ణమి యజ్ఞం ఘనంగా జరిగింది.కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, మాదాసు నర్సయ్య-లక్ష్మి, ప్రణయ్-గగారిణి యజ్ఞంలో పాల్గొనగా శ్రీ శంకర్ ఆర్యన్ యజ్ఞం గావించారు.యజ్ఞం హిందూ ధర్మంలో చాలా గొప్పది. ఇది కేవలం పూజ మాత్రమే కాదు. మానవ జీవితానికి అవసరమైన ఆధ్యాత్మిక, శాస్త్రీయ ప్రయోజనాలను కలిగి ఉంటుంది. అని ప్రిన్సిపాల్ సముద్రాల రాజమౌళి తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్,డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుందం, గట్టు రాం ప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులా దేవి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ సర్పంచ్‌గా పోటీకి సబ్బని శ్రీనివాస్


**సూర్య, వీణవంక**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడానికి సబ్బని శ్రీనివాస్ నామి నేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ చేయడమే తన లక్ష్యమని, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని, సామాజిక చైతన్యం కోసం నిరంతరం పోరాడుతానని తెలిపారు.ఎన్నో సంవత్సరాల నుండి ప్రజలతో ఉంటూ ప్రజల సమస్యలపైన ఎప్పటికప్పుడు తాను సమస్యలు పరిష్కరిస్తానని అని, గ్రామ ప్రజలు, గ్రామంలోని యువత మద్దతు కోరుతూ ఈసారి తనకు అవకాశం ఇవ్వాలని, సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నుకోవాలని ప్రజానీకానికి, ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజల సమిష్టి కృషితో గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి గ్రామస్తుల సహాయంతో, గ్రామపంచాయతీ అభివృద్ధిని చేస్తానని అన్నారు.

# ఆశీర్వదించండి... గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో స్థానిక ఎన్నికల నామినేషన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా జడల శ్రీకాంత్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలు.. .గ్రామ పంచాయతీ అభివృద్ధే ధ్యేయంగా గ్రామం కోసం... మీ సేవకుడిగా పని చేస్తానని, పారదర్శక పాలన, సమాన అభివృద్ధిగా పని చేస్తానని అన్నారు.

# హుజురాబాద్ ఎంఈఓపై విద్యాశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు

**సూర్య, హుజురాబాద్**



అధికారం అడ్డుపెట్టుకొని అడ్డగోలుగా ప్రవర్తిస్తున్న హుజురాబాద్ ఎంఈఓ బి.శ్రీనివాస్‌పై హైదరాబాద్‌లోని విద్యాశాఖ డైరెక్టర్,కమీషనర్లకు శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్య కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎంఈఓ శ్రీనివాస్, టీచర్ గోపాల్ రెడ్డిలపై వరుసగా విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు,కానీ ఎలాంటి స్పందన లేదన్నారు. ఈ విషయంలో అధికారుల స్పందన లేకపోతే కోర్టుకు,ఈ విషయమై ఎంత దూరమైనా వెళ్తానని, అధికారులు స్పందించకపోతే న్యాయస్థానాన్ని, లోకాయుక్తను ఆశ్రయిస్తానని తెలిపారు.

# రెడ్డిపల్లి సర్పంచ్ అభ్యర్థిగా విజయ భగవాన్ రెడ్డి నామినేషన్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కర్ర విజయ భగవాన్ రెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తా అని హామీ ఇచ్చారు.

# వృక్ష శాస్త్ర అధ్యాపకురాలుకు డాక్టరేట్

**సూర్య, కరీంనగర్ టౌన్**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి జగిత్యాలలో పనిచేస్తున్న వృక్ష శాస్త్ర అధ్యాపకురాలు కాకతీయ విశ్వవిద్యాలయం నుండి డాక్టర్ క్రిస్టఫర్ రూబెన్ పర్యవేక్షణలో టిష్యూ కల్చర్ ఫైటో కెమికల్ అనాలసిస్, ఫార్మకాలజికల్ స్టడీస్ ఇన్ రూబియా కార్డిఫోలియా అని శీర్షికపై పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట్ల రామకృష్ణ, ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ప్రమోద్ కుమార్, చంద్రయ్య, డాక్టర్ సంగీత, డాక్టర్ శ్రీలత, నీరజ, మల్లికార్జున్, డాక్టర్ వాసవి,డాక్టర్ జమున అభినందించారు.

# సాయి ఈశ్వర చారి మృతి

**- బీసీ సంఘాల నిరసన**

**సూర్య, కరీంనగర్**

కామారెడ్డిలో బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయకపోవడం వల్లనే సాయి ఈశ్వర చారి ఆత్మహత్య మహా దుర్ఘటనగా బీసీ సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈశ్వర చారి బలిదానం వృథా కాకుండా రిజర్వేషన్ అమలు తప్పనిసరిగా చేయించాలని డిమాండ్ చేశారు.గత రెండు సంవత్సరాలుగా బీసీలపై జరుగుతున్న అన్యాయాలు, అణచివేతలు ఆందోళనకరమని, బీసీ మంత్రులు నైతికంగా వెంటనే రాజీనామా చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలను మోసం చేయడంతో ఈశ్వర చారి ప్రాణత్యాగానికి దారితీసిందని అన్నారు. బీసీ హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలేగాని, ప్రాణత్యాగాలు వద్దని సూచించారు.సాయి ఈశ్వర చారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు బీసీ సంఘాలు సానుభూతి తెలిపారు.కేశిపెద్ది శ్రీధర్ రాజు, నాగుల కనకయ్య గౌడ్, బొల్లం లింగమూర్తి,దొగ్గలి శ్రీధర్, పెంట అజయ్, దేవరకొండ సంతోష్ లక్ష్మి, గడప కోటేశ్వర్, మియాపురం రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.



# వలస కూలీల పిల్లలను గుర్తించండి

## - ప్రతి ఒక్కరిని బడిలో చేర్పించాలి - వారి చదువుకు అన్ని విధాలా చర్యలు

## - ఇటుక బట్టీల యజమానులు సహకరించాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లావ్యాప్తంగా వలస కూలీలు, కార్మికుల పిల్లలను గుర్తించి వారిని ప్రత్యేక పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మండల విద్యాధికారులు, ఇటుక బట్టీలు, పరిశ్రమల యజమానులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సాధారణంగా వలస కూలీలు ఎక్కువగా పనిచేసే చోటే వర్క్ సైట్ స్కూళ్ళు ప్రారంభిస్తారని తెలిపారు. కానీ పిల్లలకు పాఠశాల వాతావరణం ఉండాలనే ఉద్దేశంతో వారి కుటుంబాలకు సమీపంగా ఉన్న పాఠశాలల్లో ప్రత్యేక తరగతిలో బోధిస్తున్నామని అన్నారు.ఇటుక బట్టీలు, పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల పిల్లలను గుర్తించి ఈ బడిలో చేర్పించాలని ఆదేశించారు. వారికి పోషకాహారం, దుస్తులు, పుస్తకాలు అందిస్తామని తెలిపారు. ఇటుక బట్టీల యజమానులు వారి సాయంగా పిల్లలకి రవాణా సౌకర్యం కల్పించాలని కోరారుగత ఏడాది సుమారు 500 మంది వలస కూలీల పిల్లలను ఈ పాఠశాలల్లో చేర్పించి విద్య అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ఏడాది మరింత శ్రద్ధతో ప్రత్యేక పాఠశాలలపై దృష్టి పెట్టాలని అన్నారు.




ప్రత్యేక పాఠశాలల్లో చేరిన వలస కార్మికుల పిల్లలకి ఇంగ్లీషులో బోధించాలని సూచించారు. భవిష్యత్తులో వారికి చదువు పట్ల శ్రద్ధ పెరిగి ఎక్కడికి వెళ్ళినా చదువుకునే ఉత్సాహం ఉండేలా తీర్చిదిద్దాలని సూచించారు. బడి బయట ఉన్న పిల్లలను కూడా గుర్తించి బడిలో చేర్పించాలని అన్నారు. ఇప్పటికే 185 మంది పిల్లలను గుర్తించినట్లు విద్యాధికారులు తెలిపారు.

**- పదవ తరగతి విద్యార్థులపై దృష్టి పెట్టాలి**

పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి నూరు శాతం ఫలితాలు వచ్చేలా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మండల విద్యాధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశం మందిరంలో మండల విద్యాధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పదవ తరగతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ప్రత్యేక అధికారులు పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న స్పెషల్ క్లాస్ లను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు స్లిప్ టెస్టులు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. మండల విద్యాధికారులు వారానికి రెండు సార్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలను సందర్శించాలని ఆదేశించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలోని పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో కనీసం 20 మంది పిల్లల నమోదు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. అన్ని పాఠశాలలకు మధ్యాహ్న భోజనం వండేందుకు గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని వాటిని విధిగా ఉపయోగించాలని పేర్కొన్నారు. స్నేహిత ఫిర్యాదుల పెట్టెలను ప్రతి పాఠశాలలో తప్పక నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.



## చదువుతోపాటు ఆటలోనూ రాణించాలి

### - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**సూర్య తంగళ్ళపల్లి**

తంగళ్ళపల్లి మండలం పద్మ నగర్ లోని కేంద్రీయ విద్యాలయం వార్షిక ఆటల పోటీలు 2025- 26 కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరు కాగా,స్కౌట్స్ అండ్ గైడ్స్ స్వాగతం పలికారు.ఆటల పోటీల జెండాను ఆవిష్కరించి, ప్రారంభించారు.విద్యార్థుల నృత్యాలు,ప్రదర్శనలు అలరించాయి.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదివి లక్ష్యం చేరుకోవాలని పిలుపు ఇచ్చారు.విద్యార్థులు ఆన్లైన్ గేమ్స్ ఆడవద్దని,ప్రతి రోజు గంట పాటు ఆటలు ఆడాలని సూచించారు. క్రీడలు, యోగా సాధనతో శారీరక, మానసిక సమతుల్యత, అభివృద్ధి సాధ్యమని వివరించారు. తరగతి గది పుస్తకాలతోపాటు లైబ్రరీ లోని ఇష్టమైన పుస్తకాలు, దిన పత్రికలు చదవాలని పేర్కొన్నారు. వివిధ అంశాలపై అవగాహన వస్తుందని వివరించారు. గత ప్రశ్నాపత్రాలు, మోడల్ పేపర్లు ప్రాక్టీస్ చేయాలని సూచించారు. దీంతో వార్షిక, పోటీ పరీక్షల్లో విజయం సాధించడం సులువు అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ శేషు ప్రసాద్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానికపై స్థానికుల అసహనం.

## - గత పాలకుల చేతిలో చందుర్తి గ్రామ అభివృద్ధి శూన్యం. - గ్రామ అభివృద్ధికై వాగ్దానాలతో ముందుకు వస్తున్న అభ్యర్థులు.

## - గ్రామ అభివృద్ధికై వేచి చూడాల్సిందే అంటున్న గ్రామస్తులు.

**సూర్య చందుర్తి**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో మొదటి విడతలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలపై గ్రామస్తులు అసహనంతో ఉన్నారు. ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీపడుతున్న అభ్యర్థులు మండలానికి గ్రామానికి ప్రజాప్రతినిధులుగా ఉన్నవారే వారి పాలన కాలములో గ్రామ అభివృద్ధి ఏమాత్రం జరగలేదని ప్రస్తుతం ఎన్నికలలో అనేక వాగ్దానాలు చేస్తూ గ్రామ అభివృద్ధి చేస్తామంటూ సర్పంచ్ అభ్యర్థులు ఓటు అభ్యర్థిస్తున్నారని గ్రామ అభివృద్ధి వేచి చూడాల్సిందేనని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో మండల కేంద్రానికి మోడల్ స్కూల్ మంజూరు కాగా ప్రభుత్వ భూమి లేదంటూ పాలకుల నిర్లక్ష్యంతో మోడల్ స్కూల్ ను గ్రామం కోల్పోయిందని గతంలో కొన్ని సంవత్సరాలు బీసీ బాలుర సంక్షేమ వసతి గృహము అద్దె భవనంలో నిర్వహించగా వసతి గృహ నిర్మాణానికి స్థలము లేక దానిని వేములవాడకు తరలించారని మొన్న మొన్న ఏర్పడిన కొత్త మండల కేంద్రాలు అభివృద్ధిలో దూసుకు పోయిన చందుర్తి మండల కేంద్రం మాత్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని గ్రామస్తులు నిట్టూర్పు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని ప్రజలు అంటున్నారు.



## పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలి

### - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

### - పిఓలకు ఎన్నికల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మెట్ పెల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఓల కోసం నిర్వహించిన ఎలక్షన్ ట్రైనింగ్ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ట్రైనింగ్‌లో పాల్గొన్న పీఓలకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కీలకమైన సూచనలు, మార్గదర్శకాలు అందించారు.ఎన్నికల ప్రక్రియను పూర్తిస్థాయిలో నిష్పక్ష పాతంగా, పారదర్శకంగా నిర్వహించాలనే బాధ్యత పీఓలకు ఉందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. 'పోలింగ్ డే' రోజు అనుసరించాల్సిన విధివిధానాలు, పోలింగ్ స్టేషన్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌కు సంబంధించిన అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు.పోలింగ్ ఆఫీసర్లు ఎలక్షన్ డ్యూటీ అత్యంత బాధ్యతతో నిర్వహించాలని, ప్రతి పీఓ తమ పాత్రను సమర్థంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో శ్రీనివాస్, ఎమ్మార్వోలు, ఎంపిడివోలు, పి. వో లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి

## - మొదటి విడత పోలింగ్ జరిగే మండలాలలో పర్యటించిన కలెక్టర్

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య సెంటినరీ కాలనీ**

పంచాయతీ ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మొదటి విడత పోలింగ్ జరిగే కమాన్ పూర్ , రామగిరి మంథని ,ముత్తారం, శ్రీరాంపూర్ మండలాలలోని ఎంపీడీవో కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల సంబంధించి డిసెంబర్ 6న పోలింగ్ సిబ్బంది శిక్షణ కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలని, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎంపీడీవో కార్యాలయం వద్ద ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ పంపిణీ నిబంధన ప్రకారం సక్రమంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల సంబంధించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల, రిసెప్షన్ సెంటర్ లో వద్ద ఏర్పాట్లు పై కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం మంథని పట్టణంలోని శ్రీపాద మార్గ్ 4 లైన్ విస్తరణ పనుల కోసం అలైన్మెంట్ ను కలెక్టర్ పరిశీలించి ట్రెంచ్ కట్టింగ్ పనులు సజావుగా జరిగేలా చూడాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, జడ్పీ సీఈఓ నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పురుగుల మందు తాగి భార్య భర్తలు అనుమానాస్పద మృతి...

### - నర్సింగాపూర్ లో వృద్ధ దంపతుల విషాదాంతం

### - విచారణ చేపడుతున్న ఏసిపి..

**సూర్య వీణవంక**





వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో విషాదం నెలకొంది. కొమురా రెడ్డి (85), చిలుకవ్వ (80) అనే వృద్ధ దంపతులు అనుమాన స్పదముతో మృతి చెందారు. పోలీసులు తెలిపిన ప్రకారం... మృతులు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు. శుక్రవారం ఏసిపి వాసంశెట్టి మాధవి తో పాటు జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ తిరుపతి సంఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేపడతామని తెలిపారు. కుటుంబ నేపథ్యం ప్రకారం భార్యాభర్తలు అన్యోన్యంగా అన్యోన్యంగా ఉంటారని, ఈ సంఘటన స్థానికులను, గ్రామస్తులను తీవ్రంగా కలచివేసిందని అంటున్నారు. మరణించిన ఈ వృద్ధ దంపతులకు నలుగురు కూతుళ్ళు, ఒక కొడుకు సహా ఐదుగురు సంతానం. వీరు తమ కొడుకు, కోడలితో కలిసి ఒకే ఇంట్లో నివసిస్తున్నారు. ఒకేసారి వృద్ధ దంపతుల మృతితో నర్సింగాపూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# నేడే శ్రీ మహాశక్తి దేవాలయంలో అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం

**- పడి పూజకు సర్వాంగ సుందరంగా ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం**

**- కావేటి పరమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ**

**- పడిపూజ మహోత్సవంలో పాల్గొననున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ లోని ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతుల మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో నేడు (శనివారం) సాయంత్రం 6 గంటలకు చేపట్టే శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవ వేడుకల కోసం ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి దివ్య ఆశీస్సులతో పడిపూజ కార్యక్రమాన్ని కావేటి పరమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. పడిపూజ కార్యక్రమంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పాల్గొననున్నారు. పూజ అనంతరం స్వాములకు, వచ్చే భక్తుల కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా అల్పాహారం ఏర్పాటు చేశారు. పడి పూజ నిర్వహించేందుకు దేవాలయంలో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి పూలతో వైభవంగా అలంకరించారు. ఆలయాన్ని మరియు పరిసరాలను కూడా వివిధ పూలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.మొదటగా వాస్తు పూజ, గణపతి, సుబ్రహ్మణ్య మరియు తదితర దేవత షోడశోపచార పూజ, అయ్యప్ప స్వామి ప్రాణప్రతిష్ట, పడి పూజ, అయ్యప్ప స్వామికి అభిషేకం, మంత్రపుష్పం తదితర క్రతువులతో పూజలు నిర్వహించనున్నారు. స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

**- కావేటి పరమేశ్వర్ గురుస్వామి పడిపూజకు ఎంతో ప్రత్యేకత...**



36వ శబరిమల యాత్ర చేస్తున్న సందర్భంగా పరమేశ్వర్ గురుస్వామి గురించి ఉమ్మడి కరీంనగర్ జిల్లానే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా అయ్యప్ప దీక్షలో ఎంతోమందికి మాల వేయించి, దీక్షకు సంబంధించిన నియమాలు, సందేహాలను నివృత్తి చేసే విషయంలో కావేటి పరమేశ్వర్ గురుస్వామికి ఎంతో గుర్తింపు ఉంది. భక్తులను ఆధ్యాత్మిక మార్గంలో నడిపించి, ఉన్నత స్థితికి చేర్చడంలో కావేటి పరమేశ్వర్ గురుస్వామి కీలక పాత్ర పోషించడంతో, అనేక మంది అయ్యప్ప స్వామి భక్తులు పరమేశ్వర్ గురుస్వామిని దైవ సమానులుగా భావిస్తుంటారు. శ్రీ అయ్యప్ప స్వామి దీక్ష, సమస్త భక్తజనుల ప్రయోజనాల కోసం చేస్తున్న కృషికి జాతీయస్థాయిలో గుర్తింపు పొంది, ఇటీవలే అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ 2025 సంవత్సరంకుగాను తెలంగాణ రాష్ట్రం నుండి పరమేశ్వర్ స్వామిని ఎంపికచేసి కాంచీపురంలో "అయ్యప్ప సేవ రత్న" అవార్డు ను కూడా అందించారు. కావేటి పరమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో చేపట్టే పడిపూజకు ఎంతో ప్రాధాన్యత, విశిష్టత, నిష్ఠ, సమయపాలన, క్రమశిక్షణ ఉంటుంది. పూజచేసిన, ఇరుముడికట్టిన ఎలాంటి దక్షిణ తీసుకోకుండా 36 సంవత్సరాలుగా ఉచితంగానే సేవ చేయడం విశేషం. పేద, ధనిక భేదాలు లేకుండా ఏ స్వామి పిలిచినా తమ ఇంటికెళ్లి పూజ, భజన కార్యక్రమాలు చేస్తూ సేవ చేస్తుంటారు.వృత్తిరీత్యా విశ్రాంత ఉపాధ్యాయుడు అయినా పరమేశ్వర స్వామి టీచర్ గా ఉన్న సమయంలో కూడా అటు స్కూలుకు, ఇటూ విద్యార్థులకు కూడా విద్యా బోధనలు నేర్పుతూ తనకు తోచిన విధంగా సేవ చేస్తూ వచ్చారు.పేద విద్యార్థుల చదువుకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని తలచి పాఠశాలలకు తన మిత్రబృందం ద్వారా బెంచీలు, ఆర్వో ప్లాంట్, ప్రొజెక్టర్లు, అలాగే విద్యార్థులకు నోటు బుక్స్, టెక్స్ట్ బుక్స్ గైడ్స్, పెన్నులు కూడా అందించారు. ముఖ్యంగా పదవ తరగతి చదివే ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ఉదయం మరియు సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించి విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా టిఫిన్లు మరియు స్నాక్స్ కూడా అందించి వారిని ప్రోత్సహించారు. అయ్యప్ప సేవా సమితి ఏర్పాటు చేసి ఎన్నో వేల పడిపూజలు భజనలు చేస్తూ అయ్యప్ప గురుస్వాములలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొని నూతనంగా అయ్యప్ప మాల వేసుకొని కన్నె స్వాములకే కాకుండా వివిధ అయ్యప్ప భక్తులకు కూడా ఆదర్శంగా నిలిచారు. గతంలో అయ్యప్ప స్వామిని మరియు దీక్షాపరులను కించపరిచినప్పుడు కూడా అనేక నిరసన కార్యక్రమాలను కూడా స్వాములందరితో కలిసి నిర్వహించారు. కరీంనగర్ అయ్యప్ప దేవాలయంలో కూడా అయ్యప్ప స్వామికి లక్ష దీపార్చన, సహస్ర ఘటాభిషేకం, అయ్యప్ప స్వామి సప్తాహ నామస్మరణం లాంటి తదితర కార్యక్రమాలను అయ్యప్ప స్వామి దీక్ష పరుల సహాయ సహకారాలతో నిర్వహించారు. ఈ సంవత్సరం 36వ శబరిమల యాత్ర చేస్తున్నటువంటి పరమేశ్వర్ గురుస్వామి యావత్ అయ్యప్ప స్వాములకు ఆదర్శంగా నిలుస్తారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో భారీ కుంభకోణం జరిగిన మంత్రులు పట్టించుకోరా

**- ఏఐఎఫ్బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్**

**- ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.4.50 కోట్ల అవినీతి, అక్రమాలపై ముగ్గురు మంత్రుల బహిరంగ లేఖ**

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన రూ.4.50 కోట్ల అవినీతి, అక్రమాలపై విచారణ జరిగి 20 రోజులు అవుతున్నా కారకులైన వైద్యులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, వెంటనే చర్యలు తీసుకోవాలని, అవినీతి అధికారులను సస్పెండ్ చేయాలని కోరుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్లకు ఏఐఎఫ్బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ శుక్రవారం బహిరంగ లేఖ విడుదల చేశారు. వారికి ట్విట్టర్, వాట్సాప్, వారి కార్యాలయాలకు పోస్టు ద్వారా లేఖలు పంపించినట్లు తెలిపారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా కరీంనగర్ ఉమ్మడి జిల్లాకే తలమానికమైన ప్రభుత్వ ఆసుపత్రిలో నాలుగున్నర కోట్ల కుంభకోణం జరిగితే ఇప్పటి వరకు మంత్రులు పట్టించుకో కపోవడం శోచనీయమని తెలిపారు. పేద ప్రజలు ఉపయోగించుకునే ఆసుపత్రిలో అవినీతి జరిగిన పట్టించుకోరా అని ప్రశ్నించారు. అవినీతి డాక్టర్లను కాపాడేందుకు పెద్ద ఎత్తున లభింగ్ చేస్తున్నారని ఆరోపించారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వలకు చెందిన రూ.4,50,00,000/- దుర్వినియోగం చేయడం వంటి కుంభకోణంలో పాల్గొన్న డాక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ అజయ్ ప్రసాద్, డాక్టర్ నవీన, డాక్టర్ మొహమ్మద్ అలీమ్, డాక్టర్ రత్నమాల, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ జ్యోతి గార్లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ



వైద్య విధాన పరిషత్ కమిషనర్, జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఎంక్వైరీ చేసిన రిపోర్టును మళ్ళీ ఎంక్వైరీ చేయడానికి రాష్ట్ర వైద్య విధాన పరిషత్ అధికారులు, జిల్లా డీఎంహెచ్వో, ఇతర అధికారులు పూర్తిస్థాయిలో రూ? 4.50 కోట్ల అవినీతిపై ఎంక్వైరీ చేయడం జరిగింది. ఎంక్వైరీ చేసి 20 రోజులు అవుతున్నా ఇప్పటి వరకు ఏ ఒక్క డాక్టర్ పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏమోటాని ప్రశ్నించారు. 4.50 కోట్ల కుంభకోణం జరగలేదా ఏదో ఒక్కటి ఎంక్వైరీ రిపోర్టును బహిర్గతపర్చాలని డిమాండ్ చేశారు. అలాగే అవినీతి అధికారులు, వైద్యులను సస్పెండ్ చేయాలని, అవినీతికి పాల్పడ్డ నిధులను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

**సూర్య, మల్లాపూర్**

గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి ఓటు వేస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని గొర్రెపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి కొడిమ్యాల రాజేందర్ అన్నారు. గ్రామంలో శుక్రవారం ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని సమస్యలైనా విద్యుత్ దీపాలు, సిసి రోడ్లు, డ్రైనేజి పనులు, పాఠశాల, ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని తదితర సమస్యలు ప్రజలకు అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని అన్నారు. గ్రామ సర్పంచిగా బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# ముగిసిన గ్రామపంచాయతీ నామినేషన్లు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని ఐదు క్లస్టర్లలో మూడో విడత గ్రామ పంచాయితీ నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. నామినేషన్లు వేయడానికి చివరి రోజు కావడంతో అభ్యర్థులు బారులు తీరారు. అధికారులు సంయమనం పాటించి నిర్ణీత సమయంలోపు వచ్చిన అభ్యర్థుల నామినేషన్లను స్వీకరించారు. మండల ఎంపీడీవో రాజేశ్వరరావు ఐదు క్లస్టర్లను సందర్శించి నామినేషన్ ప్రక్రియ జరిగే విధానాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. రేపటి నుండి నామినేషన్ పత్రాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. నామినేషన్లను ఉపసంహరించుకోదలచిన అభ్యర్థులు డిసెంబర్ 9న ఉపసంహరించుకోవచ్చన్నారు. ఎన్నికలు డిసెంబర్ 17 ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు జరుగుతాయని, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ మొదలుపెట్టి ఫలితాలను విడుదల చేస్తామన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే ట్రాన్స్ పోర్ట్ లారీలను వెంటనే నిలిపివేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రీన్ ఫీల్డ్ హైవే ట్రాన్స్ పోర్ట్ లారీలను వెంటనే నిలిపివేయాలని ఏఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు.ఏఐటియుసి యూనియన్ ఆధ్వర్యంలో అడ్రియాల కు వెళ్లే రహదారిపై ధర్నా నిర్వహించి మెమోరాండం అందచేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల కొరకు వెళ్తున్న ట్రాన్స్పోర్ట్ లారీలు ఓవర్ స్పీడ్, రాష్ డ్రైవింగ్ తో కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్యూటీ షిఫ్ట్ చేంజ్ టైమింగ్ లో ఒక గంట పాటు లారీలను నిలుపు వేసే విధంగా చర్య తీసుకోవాలని, రోడ్డుపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలి, దుమ్ము లేవకుండా వాటర్ స్ప్రే చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్, వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి, బ్రాంచ్ సెక్రటరీ ఎం ఆర్ సి రెడ్డి, ఆర్గనైజ్ సెక్రటరీ రంజిత్, అడ్రియాల పిట్ సెక్రటరీ గంగాధర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు కేత శ్రీనివాస్, గద్దం రమేష్, షిఫ్ట్ ఇన్చార్జిలు మహేష్, అనిల్, కమిటీ సభ్యులు చంద్రశేఖర్,అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎస్సై.

**సూర్య, సారంగాపూర్**



రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఒకరిని పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్సై పాకాల గీత తన వాహనంలో తరలించి మానవత్వం చాటుకున్నారు.సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలోని దుబ్బరాజన్న ఆలయం ముందు పల్సర్ బైక్ నుండి గాంధీ విగ్రహం వైపు అకస్మాత్తుగా తిరగగా వెనుకలే స్కూటీ పై వస్తున్న బీర్పూర్ మండలంలోని కొల్వాయి గ్రామానికి చెందిన మహిళ వాహనాన్ని ఢీ కొనడంతో కింద పడిపోయారు.మహిళ కు తీవ్ర గాయాలు కాగా పెట్రోలింగ్ లో భాగంగా అటుగా వెళ్తున్న ఎస్సై పాకాల గీత గమనించి తన వాహనంలో చికిత్స నిమిత్తం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా మానవత్వం చాటుకున్న ఎస్సై పాకాల గీత ను గ్రామస్తులు అభినందించారు.

## ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

**సూర్య, మల్లాపూర్**



గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ బాధ్యతలు కలిగిన అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల నిబంధనలకు లోబడి సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజాగౌడ్ సూచించారు. మండల కేంద్రంలో శుక్రవారం పోలింగ్ అధికారులకు అవగాహన కల్పించి పలు సూచనలు చేసారు. మొదటి విడతలో ఈ మండలానికి ఈ నెల 11న పోలింగ్ ప్రక్రియ జరుగనుండగా ఓటింగ్ కు అవసరమైన ఎన్నికల సామాగ్రి సిద్ధంగా ఉండాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా, ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో అలువాల శ్రీకాంత్, మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి, ఎంపివో జగదీష్, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అపోహలు వీడండి... నేత్రదానంకు ముందుకు రండి...

**సూర్య, సెంటినరీ కాలనీ**

అపోహలు, అనుమానాలు వీడి మరణానంతరం నేత్రదానం చేసి, ఇద్దరికి చూపును ప్రసాదించడానికి అందరూ ముందుకు రావాలని కమాన్పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి అవగాహన కల్పించారు. కమాన్ పూర్ మండలం ఆదర్శనగర్‌లో నివసించే కలవేని లక్ష్మి(77) మరణించగా నేత్రాలను దానం చేస్తే, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. దుఃఖంలో కూడా స్పందించి అమ్మ నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులు కొడుకు కరుణాకర్, కూతురు నవ్య, అల్లుడు ఓదేలులను అభినందించారు. సదాశయ ఫౌండేషన్ పట్టణ అధ్యక్షుడు అనంత రాములు ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో సదాశయ



ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి ,ముఖ్య సలహాదారు నూక రమేష్, రాజమహేందర్ రెడ్డి, కొండ సమ్మయ్యలు పాల్గొని, కుటుంబ సభ్యులకు అభినందన పత్రాన్ని, అందించారు.లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ తరపున రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను శాలువాలతో సత్కరించారు. కుటుంబ సభ్యులను సదాశివ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ఉదయం మృతురాలి నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి హైదరాబాదుకు తరలించారు. ఈ కార్యక్రమంలో సానా ఉద్యోగస్తులు బంధువులు పాల్గొని నేత్రదాతకు ఘనంగా నివాళులు అర్పించారు. నేత్రదాత కుటుంబ సభ్యులకు ఎల్ వి ప్రసాద్ అభినందన పత్రం అందించారు. విషాదంలో కలవేణి లక్ష్మి నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి గౌరవ అధ్యక్షులు-కమాన్పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, కమాన్పూర్ లైన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్, కోశాధికారి డాక్టర్ విజయ్ కుమార్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మ చారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, సలహాదారులు లగిశెట్టి చంద్రమౌళి,మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి, పెద్దపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, కమాన్పూర్ మండల అధ్యక్షులు నరసింహ చారి, అభినందించారు.

## మండలంలో ఎన్నికల అవగాహన కార్యక్రమం

**- జల్లారం సుందిళ్లలో ఎన్నికల ఏర్పాట్లపై డీసీపీ సమీక్ష**

**సూర్య, యైటింక్లయిన్ కాలనీ**



రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ ఐపీఎస్ ఆదేశాల మేరకు, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ఐపీఎస్ ఎం. రమేష్ ఏసీపీ గోదావరిఖని ఆధ్వర్యంలో రామగిరి మండలంలోని జల్లారం,సుందిళ్ల గ్రామాల్లో సర్పంచ్, వార్డు మెంబర్ ఎన్నికల నేపథ్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు గ్రామ ప్రజలకు సూచనలు చేస్తూ ఎన్నికలు సోదరభావంతో, శాంతియుత వాతావరణంలో జరిగేలా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి ప్రలోభాలకు లోనవకుండా, తమకు నచ్చిన అభ్యర్థికి స్వేచ్ఛగా ఓటు వేయాలని ప్రజలకు తెలియజేశారు. గ్రామాల్లో గొడవలు, వివాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా అనుమానాస్పద లేదా అవాంఛనీయ సంఘటనలు గమనించిన వెంటనే 100కు కాల్ చేసి లేదా స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలింగ్ బూత్ వద్ద గుంపులు గుమికూడరాదని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సూచించారు.డీసీపీ పెద్దపల్లి పోలింగ్ బూత్ల వద్ద మౌలిక సదుపాయాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్. ప్రసాద్ రావు, ఏఎస్ఐలు,సిహెచ్.తిరుపతి రెడ్డి, కృష్ణ, సిబ్బంది కళ్యాణ్, విశ్వనాథ్, అఫ్రోజ్, కనకయ్య, కిరణ్ పాల్గొన్నారు.

## షి టీం పై విద్యార్థులకు అవగాహన

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని నిట్టూరు గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.షీ టీం ఇంచార్జ్ ఎస్సై లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, అనగా డ్రగ్స్ మరియు చెడు అలవాట్లకు అబ్బాయిలు దూరంగా ఉండాలని అన్నారు. మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, స్నేహలత,హెడ్ మాస్టర్ లక్ష్మయ్య, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ల సాధనకు ఐక్య పోరాటం

**- సాయి ఈశ్వర చారి మృతికి నివాళులు**

**సూర్య, హుజురాబాద్**




బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బిసిలంతా బహుజనులతో కలిసి ఐక్యంగా పోరాటం చేసి సాధిద్దామని పలువురు వక్తలు అన్నారు.శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రిజర్వేషన్ల సాధన కోసం ఆత్మహత్యకు పాల్పడిన సాయి ఈశ్వర చారి మృతికి ప్రజాస్వామిక బిసి ఉద్యమ వేదిక, బిసి సంఘాల, ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో కాలంగా బిసిలు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగంలో వెనుకబడిపోయారని, అగ్రవర్ణాల మోసానికి బలైపోయారని అన్నారు. చైతన్యవంతులైన బిసిలు తమ రిజర్వేషన్ల సాధన కోసం పోరాటం చేస్తున్నారని, ఇందులో భాగంగా 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఆత్మహత్యకు పాల్పడిన సాయి ఈశ్వర చారి మరణాన్ని బిసిలు, బహుజనులు మరచిపోరని అన్నారు. తెలంగాణ ఉద్యమం మాదిరిగా బిసిలు బహుజనులతో కలిసి ఐక్య పోరాటం సాగించి అధికార పార్టీతో రిజర్వేషన్లను ఒప్పించే విధంగా, సాధించే విధంగా చర్యలకు సిద్ధం కావాలన్నారు. ఇప్పటికైనా పాలకులు బిసిల రిజర్వేషన్లపై నాన్చివేత ధోరణి విడనాడి రిజర్వేషన్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరొక బిసి బిడ్డ మృతి చెందక ముందే పాలకులు కళ్ళు తెరవాలని అన్నారు. బిసి రిజర్వేషన్ల సాధన కోసం సాయి ఈశ్వర చారి మృతి వృధా కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిజేఎస్ రాష్ట్ర నాయకులు, న్యాయవాది ముక్కెర రాజు, ప్రజాస్వామిక బిసి ఉద్యమ వేదిక కన్వీనర్ రవీందర్, భీమోజు సదానందం, బిసి నాయకులు పులి జగన్నాథం, కొలిపాక శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్, ఆలేటి రవీందర్, వేల్పుల రత్నం, బిఎస్పీ నాయకులు పల్లె ప్రశాంత్ గౌడ్, ఎర్రబోజు నారాయణ, చిలకమారి శ్రీనివాస్, కాసనగొట్టు కిరణ్, వేల్పుల ప్రభాకర్, కెఆర్ బిక్షపతి, రఘుపతి, జన్నయ్య, ప్రకాష్, సదానందం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

**- పోలీసుల ఫ్లాగ్ మార్చ్**

**సూర్య మేడిపల్లి**



జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కట్లకుంట, మేడిపల్లి, కొండాపూర్ గ్రామాలలో శుక్రవారం రోజు పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సురేష్ బాబు మాట్లాడుతూ ప్రజలలో భద్రతా భావాన్ని పెంపొందించేందుకు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. ఎన్నికల కమిషనర్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం స్వేచ్ఛాయుతంగా ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికల నిర్వహిస్తాం అని అన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలంతా ఎలక్షన్ సమయంలో పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్రీధర్ రెడ్డి,చిరంజీవి, నవీన్‌లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్బన్ హౌసింగ్ కాలని మౌలిక వసతుల కోసం 12.5 కోట్లు

**- ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్.**

**- 26 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన.**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణ 34,35,44 వార్డులకు సంబంధించి 26 లక్షలతో టవర్ నుండి గీతాభవన్ రోడ్డులో చేపట్టనున్న బిటి రోడ్డు అభివృద్ధి పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టవర్ దగ్గర మార్కెట్ ను అభివృద్ధి చేసి,టవర్ మార్కెట్ ఆలయం అభివృద్ధి కి నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు.బ్రాహ్మణ వాడ రామాలయం వద్ద ధ్యాన మందిరం నిర్మాణానికి నిధులు మంజూరు చేయటం జరిగింది అని తెలిపారు. అర్బన్ హౌసింగ్ కాలని మౌలిక సదుపాయాలు కల్పన కోసం 12.5 కోట్ల నిధులు మంజూరు చేయటం జరిగిందనీ మంచినీటి చెరువులు కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజలందరిపైనా ఉందన్నారు. పట్టణంలో సమగ్ర అభివృద్ధి కోసం వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్‌లు, పార్కులు, రహదారులు,డివైడర్లు,డ్రైనేజీలు ఇలా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించిందనీ, రాష్ట్రములో అత్యధిక నిధులు జగిత్యాల కు మంజూరు అయ్యాయనీ, ముఖ్యమంత్రితో కలిసి పనిచేసి మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్‌లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్ గోలి శ్రీనివాస్ కమిషనర్ స్పందన, డిఈ ఆనంద్, గట్టు సతీష్, మాజీ కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు, బాలేశంకర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆటల్లో గెలుపోటముల కంటే ప్రాతినిధ్యం ముఖ్యమని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణు వర్ధన్ అన్నారు. 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో భాగంగా మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహి స్తున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్ 14, అండర్ 17 బాల బాలికల బ్యాడ్మింటన్ పోటీలను ప్రిన్సిపాల్ ముఖ్యఅతిథిగా హాజరైన ఎసీఎఫ్ జిల్లా సెక్రటరీ కనుంట్ల లక్ష్మణ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఆటలతో ఆరోగ్యం సిద్ధిస్తుం దని, చదువులు ఎంత ముఖ్యమో ఆటలు అంతగానే ముఖ్యమన్నారు. శారీరక ధారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇచ్చే ఆటలను నిత్య దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో బ్యాడ్మింటన్ కు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. దేశంలోనే అత్యున్నత స్థాయి క్రీడాకారులు పుల్లెల గోపీచంద్, పివి సింధు, సైనా నెహ్వాల్ ఆణి ముత్యాలు తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారే అన్నారు. మంచి నైపుణ్యతను సంపాదించుకొని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎదగాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, కొమురోజు శ్రీనివాస్, విజయ్, ఖాజాబి, సమ్మయ్య, నాలుగు జిల్లాలకు చెందిన అండర్14, అండర్-17 బాలబాలికలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను సంరక్షించని కుమారుడికి నెల రోజుల జైలు శిక్ష

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తల్లిదండ్రుల బాగోగులు చూడక వేధింపులకు గురిచేస్తున్న కుమారుడికి నెల రోజుల జైలు శిక్ష తోపాటు రూ. 500 జరిమానా విధిస్తూ జగిత్యాల మొదటి అదనపు జే ఎఫ్ సీ ఎం కోర్టు న్యాయమూర్తి శ్రీనిజ కోహిల్కర్ తీర్పు ఇచ్చినట్లు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది హరి అశోక్ కుమార్ తెలిపారు. జగిత్యాల పట్టణం గంజ్ వీధికి చెందిన వయో వృద్ధులయిన మండలోజు సత్యవతి తో పాటు ఆమె భర్త బాగోగులు చూసుకోకుండా ఇల్లు ను రిజిస్ట్రేషన్ చేయమని తన కొడుకు రమేష్ ఇబ్బందులకు గురించేస్తున్నాడని 2021 లో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్ కేసు నమోదు చేసి విచారించి ఛార్జ్ శీట్ దాఖలు చేశారు. ప్రస్తుత సీఐ కరుణాకర్ సూచనల మేరకు హెడ్ కానిస్టేబుల్ ఏ. రాజేశ్వర్ రావు కోర్టు లో సాక్షులను ప్రవేశ పెట్టగా పి. పి. బి. రాజేష్ వృద్ధురాలి తరపున వాదించారు. సాక్షాలను పరిశీలించి, విచారణ అనంతరం న్యాయమూర్తి శ్రీనిజ కోహిల్కర్ కుమారునికి నెల రోజుల జైలు శిక్ష, రూ. 500 జరిమానా విధి స్తూ తీర్పు చెప్పారని సీనియర్ సిటిజెన్స్ సమాచారం కోసం హరి అశోక్ కుమార్ తెలిపారు.

# సింగరేణి విజన్ డాక్యుమెంట్ 2030-2047 విడుదల

**- 2030 నాటికి స్వల్ప, మధ్యకాలిక ప్రణాళిక - 2047 నాటికి దీర్ఘకాలిక ప్రణాళికల రూపకల్పన**

**- 2030 నాటికి బహుముఖ వ్యాపార విస్తరణలు, భారీ అభివృద్ధి వ్యూహాలు**

**- 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి**

**- మొత్తం 5,850 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ - దీర్ఘకాలిక ప్రణాళికలలో 2047**

**- 15 వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్ - 25 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్**

**- కీలక ఖనిజ రంగంలో ప్రవేశం, అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ సింగరేణి లిమిటెడ్ ఏర్పాటు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విజన్ 2047 కు అనుబంధంగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కూడా తన విజన్ 2030-2047 డాక్యుమెంట్ ను ప్రకటించింది. హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం సాయంత్రం జరిగిన సమావేశంలో సంస్థ చైర్మన్ మరియు ఎండీ నూనావత్ బలరాం నాయక్ విజన్ డాక్యుమెంట్ ను విడుదల చేసి దానిపై స్ఫూర్తిదాయకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు, వివిధ విభాగాల ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు. సింగరేణి సంస్థ భవిష్యత్తుతో పాటు రాష్ట్ర, దేశ అవసరాలకు అనుగుణంగా కంపెనీని బొగ్గు రంగం తో పాటు ఇతర రంగాల్లోకి పెద్ద ఎత్తున విస్తరింప చేయాలని ప్రణాళికలు రూపొందించినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా వివిధ రకాల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి భారీ ఎత్తున ప్రణాళికలు తయారు చేశామని, దేశవిదేశాల్లో కీలక ఖనిజరంగం లో ప్రవేశించడానికి సింగరేణికి అనుబంధంగా గ్లోబల్ సింగరేణి లిమిటెడ్ ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు, విజన్ డాక్యుమెంట్ లోని స్వల్ప, మధ్య కాలిక ప్రణాళికలో 2030 నాటికి లక్ష్యంగా పెట్టుకున్న ప్రధాన అంశాలు ఈ విధంగా ఉన్నాయి. సింగరేణి సంస్థ 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని కోసం ప్రస్తుత లీజు ప్రాంతంలోనే కాక, లీజుకు వెలుపల ఉన్న ప్రాంతంలోని కొత్త బ్లాకులను, వివిధ రాష్ట్రాలలోని కొత్త బ్లాకులను కూడా చేపట్టాలని నిర్ణయించింది. ప్రస్తుత 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పాదనను 4,400 మెగావాట్లకు పెంచాలని అందుకు అనుగుణంగా కొత్త ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందించింది. ప్రస్తుతం 245.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్న సింగరేణి సంస్థ 2030 నాటికి 2,000 మెగావాట్ల సోలార్ విద్యుత్తును ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకుంది. దీనిలో భాగంగా రాజస్థాన్ లో అతి త్వరలోనే 1,500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేయబోతుంది. రాష్ట్రంలోని పలు భారీ నీటి జలాశయాల పైన 800 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నది. ఎత్తైన ఓపెన్ కాస్ట్ డంపుల పైన 100 మెగావాట్ల



పవన విద్యుత్ ఉత్పత్తి కోసం ప్లాంట్లను ఏర్పాటు చేయబోతోంది. 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్న కంపెనీ తొలి దశలో మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని వద్ద 250 మెగావాట్ల ప్లాంటును ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మణుగూరుకు సమీపంలోని పగిడేరు వద్ద ప్రయోగాత్మకంగా విజయవంతమైన జియో థర్మల్ ప్లాంట్ వద్ద 200 మెగావాట్ల జియో థర్మల్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని, ప్రణాళికలు రూపొందించారు. ఇది కాక ఎఫ్.డి.ఆర్. ఈ హైబ్రిడ్ ఆర్టీసీ విభాగాల్లో కలిపి మరో 1,500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని, 700 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంలను వివిధ సోలార్ ప్లాంట్ల వద్ద ఏర్పాటు చేయాలని కూడా ప్రణాళికలు రూపొందించింది. దీంతో మొత్తం మీద 2029 - 30 నాటికి సింగరేణి 5.85 గిగావాట్ల(5,850 మెగావాట్ల) పునరుత్పాదక విద్యుత్తును ఉత్పత్తి చేయాలని విజన్ డాక్యుమెంట్ లో స్పష్టం చేసింది. సింగరేణి సంస్థ కేవలం బొగ్గు, థర్మల్ విద్యుత్, పవన విద్యుత్, సోలార్ విద్యుత్ రంగాలలోనే కాకుండా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశించాలని నిర్ణయించిందని, ఈ మేరకు దేశ విదేశాల్లో ఈ రంగంలో గల అవకాశాలను పరిశీలించడం కోసం ప్రఖ్యాత పరిశోధన సంస్థలతో ఇప్పటికే ఒప్పందం కుదుర్చుకుందని, రాగి, బంగారం అన్వేషణకు లైసెన్స్ కూడా సాధించిందని ఇక ముందు కూడా ఈ రంగంలో దూకుడుగా ముందుకు పోవాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఇటువంటి కార్యకలాపాలు నిర్వహించడానికి సింగరేణికి అనుబంధంగా గ్లోబల్ సింగరేణి లిమిటెడ్ (జి.ఎస్.ఎల్)అనే అనుబంధ సంస్థ ఏర్పాటు విజన్ డాక్యుమెంట్ లో సూచించారు.

**- దీర్ఘకాలిక ప్రణాళిక - విజన్ 2047లో లక్ష్యాలు**

కాగా సింగరేణి సంస్థ తన దీర్ఘకాలిక ప్రణాళిక 2047 లో అవసరమయ్యే థర్మల్ విద్యుత్తును, 5,000 మెగావాట్ల సోలార్ విద్యుత్తును, 2815 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ను, 1,500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను, 500 మెగావాట్ల జియో థర్మల్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని, మొత్తం మీద 25 గిగావాట్ల పరిమాణంలో వివిధ రకాల పునరుత్పాదక విద్యుత్తును ఉత్పత్తి చేయాలని విజన్ డాక్యుమెంట్ లో పేర్కొంది. విజన్ డాక్యుమెంట్ లో పేర్కొన్న పలు ఇతర ప్రాధాన్యత అంశాలు ఈ విధంగా ఉన్నాయి. సింగరేణి రక్షణతో కూడిన ఉత్పాదకత గల ఆధునిక టెక్నాలజీలతో బొగ్గు ఉత్పత్తులు సాధిస్తుంది. పర్యావరణహిత, మైనింగ్ చేపడుతూ, జల సంరక్షణకు, జీవ వైవిధ్యానికి, వాతావరణ కాలుష్య నివారణకు పాటుపడుతుంది. పూర్తి పారదర్శకంగా నీతి, నిజాయితీలతో ప్రజావసరాలను దృష్టిలో ఉంచుకొని మైనింగ్ జరుగుతుంది. వాతావరణ కాలుష్య నివారణ కోసం కోల్ వాషరీలను ఏర్పాటు చేస్తుంది. కోల్ గ్యాసిఫికేషన్, లిక్విఫికేషన్ ప్రణాళికలు అమలు చేస్తుంది. కర్బన ఉద్గారాలను అదుపు చేస్తూ వాటితో ఉపయోగకర పదార్థాలను తయారు చేస్తుంది. వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా సౌర విద్యుత్తు, పవన విద్యుత్తు, ఫ్లోటింగ్ సోలార్ వంటి ప్లాంట్లు ఏర్పాటు చేస్తుంది. రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ రంగంలో ప్రవేశిస్తుంది. బొగ్గు నుంచి రసాయనాలు, కోల్ గ్యాసిఫికేషన్ ఆధారిత ఉత్పత్తులు సాధిస్తుంది. మూతపడిన గనుల్లో రిక్లేమేషన్ పనులతో పాటు, అక్కడ ఉన్న నీటి వసతులను పంప్డ్ హైడ్రో ప్రాజెక్టుల కోసం వినియోగిస్తుంది. మెటల్ మైనింగ్ రంగంలో అన్వేషణ విభాగపు సేవలు అందిస్తుంది.

**- అనేక కార్మిక ప్రయోజన, ప్రజాహిత చర్యలు**

నూతన టెక్నాలజీకి అనుగుణంగా ఆటోమేషన్ పద్ధతులకు తగిన విధంగా ఉద్యోగులకు శిక్షణలు ఇవ్వడం. ఉద్యోగులకు గట్టి ఆరోగ్య రక్షణ, భద్రత , సంక్షేమ కార్యక్రమాలు. సామాజిక బాధ్యత కార్యక్రమాల ద్వారా ఉపాధి అవకాశాల పెంపుదల. మహిళా ఉద్యోగుల సేవలను ఓపెన్ కాస్ట్ మరియు భూగర్భగనుల్లోని కీలక విభాగాల్లో వినియోగించడం వంటి చర్యలను విజన్ డాక్యుమెంట్ లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు, కోల్ మూమెంట్ ఈడి బదావత్ వెంకన్న జాదవ్, జిఎం(కో-ఆర్డినేషన్) తాడబోయిన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి మండల బీజేపీ సర్పంచ్ అభ్యర్థుల జాబితా విడుదల చేసిన బీజేపీ మండల అధ్యక్షులు

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలంలో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మండల అధ్యక్షుడు మొకిలే విజేందర్ ఎన్నికలలో భాగంగా మండల ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర పార్టీ మరియు జిల్లా పార్టీ ఆదేశాల మేరకు చందుర్తి గ్రామంలో సిరికొండ శ్రీనివాస్, మల్యాలలో సునీత, కొత్తపేట లో ఊరడి రమేష్, సనుగుల లో గంగిపల్లి అనిత, రామారావు పల్లె లో గంగ సామి, బండపల్లిలో మనోహర్ రెడ్డి, ఎన్గల్ పసుల విజయ, నర్సింగాపూర్లో గంగరాజు లను గెలిపించాలని ఆయన కోరారు.పార్టీ నిర్ణయానికి కట్టుబడి కార్యకర్తలు కలిసికట్టుగా అభ్యర్థులను గెలిపించాలని మోకిలే విజయెందర్ సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, అభ్యర్థులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లారీలు అందుబాటులో ఉండాలి

**- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**- కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, లారీల కాంట్రాక్టర్లతో సమావేశం**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువలకు అనుగుణంగా లారీలు అందుబాటులో ఉండాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. బోయినపల్లి, కోనరావుపేట మండలాలకు చెందిన కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, లారీల కాంట్రాక్టర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా మండలాల్లో ధాన్యం కొనుగోళ్లు, నిలువుల పై ఆరా తీశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడారు. కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసిన వెంట వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ధాన్యం తరలించేందుకు లారీల కొరత లేకుండా చూసుకోవాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, డీఎం రజిత, డీసీఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ కాస్ట్ గనుల్లో మహిళా ఆపరేటర్లకు అద్భుత అవకాశం

**- ఈపీ ఆపరేటర్లుగా ఎంపికకు సర్టిఫికెట్ల ధృవీకరణ మరియు ఇంటర్వ్యూల నిర్వహణ**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణిలో ఓపెన్ కాస్ట్ గనుల్లో కూడా మహిళా కార్మికులకు అవకాశం కల్పించాలన్న సీఎండీ నూనావత్ బలరాం నాయక్ ఆలోచన మేరకు సంస్థలో ప్రస్తుతం జనరల్ అసిస్టెంట్ గా లేదా బదిలీ వర్కర్లుగా పనిచేస్తున్న మహిళలకు సింగరేణి యాజమాన్యం తొలిసారిగా ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పని చేయడానికి అవకాశం కల్పిస్తోంది. ఇటీవలనే దరఖాస్తులకు ప్రకటన చేయగా మొత్తం 43 మంది మహిళా కార్మికులు దరఖాస్తు చేశారు. వారిలో ఇంటర్వ్యూలకు 35 మంది హాజరయ్యారు. కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఎంపిక కమిటీ సభ్యులు జీఎం (సీపీపీ) ఐత మనోహర్, జీఎం (పర్సనల్, ఐఆర్ %డ% పిఎం)కవితా నాయుడు, జీఎం (ఓసీపీ) పి.ఎలిషా, సీఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్, జీఎం (హెచ్ఆర్డి) ఆర్. విజయ ప్రసాద్, జీఎం (ఎంఎస్) బొజ్జ రవి మహిళా అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. ఈ సంధర్భముగా వారు మాట్లాడుతూ సంస్థ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ నూనావత్ బలరాం నాయక్ ఆదేశాల మేరకు మహిళలు ఏ రంగంలోనైనా పురుషులతో సమానంగా పని చేయగలరనే ఉద్దేశంతో ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పనిచేయడానికి ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, ఇది ఒక గొప్ప అవకాశం కనుక ఎంపికైన అభ్యర్థులు దానిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన అనంతరం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపికైన మహిళా అభ్యర్థులకు మెడికల్ టెస్టుల అనంతరం సిరిసిల్లలో గల తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ సంస్థ హెవీ గూడ్స్ వెహికల్/ హెవీ మోటార్ వెహికల్ విభాగంలో 30 రోజుల శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ఖాళీల లభ్యతను బట్టి ఈపీ ఆపరేటర్ ట్రైనీ కేటగిరి-5 డెసిగ్నేషన్ తో పోస్టింగ్ ఇవ్వబడుతుందని అధికారులు తెలిపారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో మహిళలకు భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పనిచేసే అవకాశం సంస్థ ఛైర్మన్ చొరవతో సింగరేణి చరిత్రలో తొలిసారి కల్పించబడిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, వ్యక్తిగత అభివృద్ధితో పాటు కంపెనీ అభివృద్ధికి కూడా పాటుపడాలని కోరారు.

## 30 పంచాయతీలలో ... సర్పంచ్ లకు 207... వార్డులకు 830 నామినేషన్లు...

**సూర్య - పెద్దపల్లి రూరల్**

గ్రామ పంచాయితీల ఎన్నికల్లో 3వ విడత లో మండలంలోని 30 గ్రామ పంచాయితీలకు గాను ఇప్పటివరకు సర్పంచ్ లకు 207 నామినేషన్లు , వార్డు సభ్యులకు 830 నామినేషన్లు వచ్చాయి.. నామినేషన్ కేంద్రాల వద్ద అభ్యర్థులు నామినేషన్ వేసేందుకు బారులు తీరారు. మండలంలోని పలు నామినేషన్ కేంద్రాలను పెద్దపల్లి డీసీపీ రాంరెడ్డి, ఏసిపి గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని పోలీసులను ఆదేశించారు. ఎస్ఐలు మల్లేష్, నరేష్, సిబ్బంది నామినేషన్ కేంద్రాల వద్ద భద్రత చర్యలను పర్యవేక్షించారు.

## దత్తాత్రేయ స్వామి దర్శనంకు అన్ని ఏర్పాట్లు

**- భక్తుల సౌకర్యార్థం బోటింగ్ ఏర్పాటు - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**

బోయినపల్లి మండలం వరదవెల్లి గ్రామంలో దత్తాత్రేయ జయంతిని పురస్కరించుకొని ప్రభు త్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సంతో షంగా ఉండాలని కోరుకున్నారు.గత మూడు రోజులుగా స్వామి వారిని భక్తులు దర్శించుకుంటున్నారని, ప్రభుత్వం తరుపున భక్తలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.స్వామి వారి దర్శనం కోసం భక్తులకు బోటు సౌకర్యం ఏర్పాటు చేశామని, మన ప్రాంతంలోలోని రాజన్న ఆల యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రుల, దేవా దాయ శాఖ మంత్రుల సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. 150 కోట్లతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. భక్తులందరికీ దత్తత్రేయా స్వామి జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించిన అదనపు కలెక్టర్

**- మూడో ఫేజ్ నామినేషన్ కేంద్రాల పరిశీలన**

**సూర్య, వేములవాడ**

వేములవాడ అర్బన్ మండలంలోని నాంపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శుక్రవారం పరిశీలించారు.